వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, జనవరి 27, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 2027లో అదనంగా 50,000 గ్రీన్ కార్డ్‌లు




న్యూఢిల్లీ : అమెరికా వచ్చే ఏడాదిలో ఎంప్లాయ్‌మెంట్ బేస్డ్ గ్రీన్ కార్డ్‌లను అదనంగా 50,000 మంజూరు చేసే అవకాశం ఉంది. 75 దేశాల నుంచి వచ్చే ఇమిగ్రెంట్ వీసా దరఖాస్తులను ప్రాసెస్ చేయడాన్ని ఈ నెల 21 నుంచి నిలిపేయడమే దీనికి కారణం. ఫ్యామిలీ బేస్డ్ గ్రీన్ కార్డ్ కోటాలు నిరుపయోగంగా మిగిలిపోతే, వాటిని ఎంప్లాయ్‌మెంట్ బేస్డ్ గ్రీన్ కార్డ్ కోటాగా మార్చుతారు. దీనిపై ఇమిగ్రేషన్ నిపుణులు స్పందిస్తూ, కొవిడ్ సమయంలో కూడా ఇలాగే జరిగిందని, ప్రయారిటీ డేట్స్ 4-5 ఏండ్లు ముందుకు జరిగాయని తెలిపారు.



# స్వీయశక్తిని ప్రపంచానికి చాటిన భారత్

### కర్తవ్య పథ్‌పై సైనిక సత్తా ప్రదర్శన.. ఆపరేషన్ సిందూర్ నుంచి దేశీయ క్షిపణుల దాకా

### భైరవ్ బెటాలియన్ తొలి కవాతు.. 'వందే మాతరం' థీమ్‌తో ఘన పరేడ్

### ఈయూ నేతల సమక్షంలో రాష్ట్రపతి గౌరవ వందనం

న్యూఢిల్లీ: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజధానిలో ఘనంగా జరిగాయి. కర్తవ్య పథ్ వేదికగా జరిగిన పరేడ్‌లో దేశం సాధించిన స్వీయరక్షణ సామర్థ్యం, సైనిక శక్తి ప్రపంచానికి స్పష్టంగా కనబడింది. ముఖ్య అతిథులుగా హాజరైన యూరోపియన్ యూనియన్ నేతల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు, ప్రముఖ రాజకీయ నేతలు, విదేశీ దౌత్యవేత్తలు పాల్గొన్నారు. కర్తవ్య పథ్ అంతటా జాతీయ గౌరవం, దేశభక్తి వాతావరణం వెల్లివిరిసింది. రాష్ట్రపతి భవన్ నుంచి సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి రాష్ట్రపతి పరేడ్ స్థలానికి చేరుకున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, సైనిక దళాల గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌కు లెఫ్టినెంట్ జనరల్ భవనీశ్‌కుమార్ కమాండర్‌గా వ్యవహరించారు. పరేడ్‌లో భారత భూసేన, నౌకాదళం, వైమానిక దళాలు తమ సత్తాను ప్రదర్శించాయి. అర్జున్ ప్రధాన యుద్ధట్యాంకు, టీనైంటీ భీష్మ, ధ్రువ్ హెలికాప్టర్, నాగ్ క్షిపణి వ్యవస్థ, రోబోటిక్ శునకాలు, డ్రైవర్ రహిత వాహనాలు

(మిగతా 2వ పేజీలో)

# జోడు గుర్రాల్లా రాష్ట్ర అభివృద్ధి



### సంక్షేమం, వ్యవసాయం సమాంతర ప్రయాణం

### రెండేళ్లలో తెలంగాణలో విస్తృత పురోగతి

### రైతు రుణమాఫీ నుంచి యువత ఉద్యోగాల దాకా

### మహిళా ఆర్థిక శక్తికి పెద్దపీట

### గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్: గత రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, వ్యవసాయం, మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఐటీ రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గవర్నర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. గవర్నర్ సైనిక అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి, సైనికపోలీస్ దళాల గౌరవ వందనం స్వీకరించారు.

**'తెలంగాణ రైజింగ్ విజన్2047'**

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం రెండేళ్లలో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని గవర్నర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 'తెలంగాణ రైజింగ్ విజన్2047' పత్రం భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోందని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రాంతాల అభివృద్ధిని సమతుల్యంగా తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

**వ్యవసాయానికి ప్రాధాన్యం**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ విధానాలకు కేంద్రబిందువని గవర్నర్ స్పష్టం చేశారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా కొనసాగుతోందని తెలిపారు. రూ.20,617 కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం ద్వారా 26 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. రైతుభరోసా కింద ఎకరాకు అందించే సహాయాన్ని రూ.12,000కు పెంచడం, సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం రైతులకు ఊరటనిచ్చిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 72 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.17,079 కోట్లకు పైగా రైతులకు చెల్లింపులు చేసినట్లు వివరించారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడమే కాకుండా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తోందన్నారు. భూమి సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో

(మిగతా 2వ పేజీలో)



## సొంత గూటికి అరూరి రమేశ్

బీజేపీకి రాజీనామా చేసిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే

త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు సమాచారం



## బస్సును ఆపి ప్రాణాలు కాపాడాడు

ఛాతీలో నొప్పి వచ్చినా బాధ్యతను మరిచిపోలేదు

ప్రయాణికులను సురక్షితంగా దింపిన డ్రైవర్

ఆస్పత్రికి వెళ్తుండగా గుండెపోటుతో మృతి

కట్టవరపు నాగరాజు త్యాగానికి కన్నీటి నివాళి



## కొత్త పార్టీ దిశగా కవిత అడుగులు.. ఈసీకి దరఖాస్తు

ఢిల్లీ వెళ్లి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసిన జాగృతి ప్రతినిధులు

మరో మూడు నెలల్లో పార్టీకి గుర్తింపు లభించే అవకాశం

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బరిలోకి దిగనున్న 'జాగృతి'!

# సిట్ విచారణకు సంతోష్‌రావు

### ప్రభాకర్‌రావు నియామకంపైనే ప్రధానంగా ప్రశ్నలు

### ఇప్పటికే హరీశ్, కేటీఆర్‌ల వాంగ్మూలాలు నమోదు

### దర్యాప్తు దిశపై పెరుగుతున్న రాజకీయ ఆసక్తి



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో ప్రత్యేక దర్యాప్తు బృందం మరో కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో భారాస నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌రావును విచారణకు హాజరుకావాలని సిట్ నోటీసులు జారీ చేసింది. మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో హాజరుకావాలంటూ ఆయనకు పిలుపునిచ్చింది. ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి పలు అంశాలపై సమాచారం సేకరించేందుకే ఈ విచారణ చేపట్టినట్లు సిట్ అధికారులు పేర్కొన్నారు. ఇదే కేసులో ఇప్పటికే మాజీ మంత్రులు

(మిగతా 2వ పేజీలో)



# మాదకద్రవ్య ముఠాలపై కఠిన చర్యలు

### ఎక్సైజ్ శాఖకు ఆయుధాలపై పరిశీలన

### అధికారులపై దాడులు చేస్తే ఉపేక్షించబోమన్న మంత్రి జూపల్లి

### కానిస్టేబుల్ సౌమ్యకు ప్రభుత్వం పూర్తి అండ

### సీఎం రేవంత్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

### నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా చర్యలు

లక్డీకాపూల్ (హైదరాబాద్), జనవరి 27: విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన తెలిపారు.గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎక్సైజ్ అధికారులపై ముఠాలు దాడులకు పాల్పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులను

(మిగతా 2వ పేజీలో)

# రాజకీయ కక్షతోనే ట్యాపింగ్ విచారణ

### మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు నోటీసులపై కేటీఆర్ తీవ్ర విమర్శ

### 'అసలు బాధ్యులను వదిలి ప్రతిపక్ష నేతలనే టార్గెట్ చేస్తున్నారు'

### టీవీ సీరియల్‌లా మారిన దర్యాప్తు ప్రక్రియ

### అటెన్షన్ డైవర్షన్ రాజకీయమేనని ఆరోపణ

### గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తామని ప్రకటన



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ తీరుపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విచారణ ప్రక్రియ మొత్తం రాజకీయ కక్షసాధింపుగా

(మిగతా 2వ పేజీలో)

# స్వీయశక్తిని ప్రపంచానికి చాటిన భారత్

ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలిసారిగా రెండు మూపురాలున్న ఒంటెలు, ఝూన్‌స్కార్ పోనీలు పరేడ్‌లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. పర్వత ప్రాంతాల్లో విధులు నిర్వహించే ప్రత్యేక స్కౌట్ యూనిట్లు, తీవ్ర హిమపాతాన్ని తట్టుకునే శ్వేత వర్ణ దుస్తుల్లో కవాతు చేశాయి. ఫిరంగి దళాల కోసం ఏర్పాటు చేసిన శక్తిబన్ రెజిమెంట్ కూడా తొలిసారి పరేడ్‌లో పాల్గొంది.

**భైరవ్ దళం, ఆపరేషన్ సిందూర్**

ఇటీవల ఏర్పాటు చేసిన భైరవ్ బెటాలియన్ పరేడ్‌లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శీఘ్రంగా స్పందించే, తీవ్ర దాడులను ఎదుర్కొనేలా రూపొందించిన ఈ దళం సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వ్యూహాలు, ఉగ్రస్థావరాలపై చేపట్టిన చర్యల దృశ్యాలను వీడియో రూపంలో చూపించారు.

**క్షిపణులు, సూర్యాస్త్ర ప్రతాపం**

బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులతో పాటు మధ్యశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థలు, శతఘ్ని ఫిరంగులు, డ్రోన్లను పరేడ్‌లో ప్రదర్శించారు. సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ వ్యవస్థ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో సాధించిన పురోగతిని చాటాయి.

**మహిళా నాయకత్వానికి గుర్తింపు**

సీఆర్‌పీఎఫ్ కవాతుకు యువ మహిళా అధికారి సిమ్రన్ బాల నాయకత్వం వహించడం గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. నౌకాదళం, వైమానిక దళ యువ సిబ్బంది కవాతు కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది.

**పరేడ్ థీమ్, గ్యాలరీలు**

ఈ ఏడాది పరేడ్‌కు 'వందే మాతరం' థీమ్‌ను ఎంచుకున్నారు. ప్రేక్షక గ్యాలరీలకు



దేశంలోని ప్రధాన నదుల పేర్లు పెట్టారు. బీటింగ్ రిట్రీట్ సందర్భంగా భారతీయ సంప్రదాయ సంగీత వాయిద్యాల పేర్లతో గ్యాలరీలను అలంకరించనున్నారు.

**ఉర్సులా వ్యాఖ్య**

ఈ సందర్భంగా ఉర్సులా వాన్ డెర్ లెయెన్ మాట్లాడుతూ, "విజయవంతమైన భారత్‌తోనే సుస్థిరమైన ప్రపంచం సాధ్యం" అని వ్యాఖ్యానించారు. భారత్‌ఈయూ భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి కీలకమని ఆమె పేర్కొన్నారు.

# జోడు గుర్రాల్లా రాష్ట్ర అభివృద్ధి



'భూభారతి' పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. యువత ఉపాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గవర్నర్ అన్నారు. ఇప్పటివరకు 62,749 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. ప్రైవేట్ రంగంలో అవకాశాల కోసం డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్)ను ప్రారంభించినట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**మహిళల ఆర్థిక సాధికారత**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళాశక్తి మిషన్‌ను అమలు చేస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ.40,000 కోట్ల రుణాల అనుసంధానం కల్పించామని చెప్పారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 42.90 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. గృహజ్యోతి పథకం కింద 53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి**

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ సర్వేను విజయవంతంగా నిర్వహించిందని గవర్నర్ గుర్తుచేశారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అమలుతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జీహెచ్ఎంసీ విస్తరణతో పట్టణాభివృద్ధికి కొత్త దిశ లభించిందని చెప్పారు. ఈవీలకు పూర్తిస్థాయి పన్ను మినహాయింపుతో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రసంగం ముగిస్తూ, రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా కల్పించిందని, వాటిని నిబద్ధతతో నిర్వర్తించడమే రాజ్యాంగ నిర్మాతలకు నిజమైన నివాళి అని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పేర్కొన్నారు.

# కొత్త పార్టీ దిశగా కవిత వేగంగా అడుగులు.. ఈసీకి దరఖాస్తు

**ఢిల్లీ వెళ్లి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసిన జాగృతి ప్రతినిధులు**

**మరో మూడు నెలల్లో పార్టీకి గుర్తింపు లభించే అవకాశం**

**జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బరిలోకి దిగనున్న 'జాగృతి'!**

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకోబోతోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సొంత పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేగవంతం చేశారు. గత కొంతకాలంగా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితమైన 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ పార్టీగా మార్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేశారు. ఢిల్లీ వెళ్లిన జాగృతి ప్రతినిధులు ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మరో మూడు నెలల్లో పార్టీకి అధికారిక గుర్తింపు లభించే అవకాశం ఉంది. అంతా సవ్యంగా సాగితే, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనే కవిత తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని, అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులను ఏకం చేయడమే లక్ష్యమని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కవిత కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ కులగణన విషయంలో బీజేపీ కొత్త మోసానికి తెరతీసిందని ఆరోపించారు.



ఇటీవల విడుదలైన 'జనగణన-2026' డాక్యుమెంట్‌లో బీసీల గణనకు సంబంధించిన ఆప్షన్ లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వెనుకబడిన వర్గాలను వంచించడమేనని విమర్శించారు. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంపై కూడా కవిత స్పందించారు. ఈ వివాదంలో తాను కూడా బాధితురాలినేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులు ఇస్తున్న నోటీసులకు ప్రాతిపదిక ఏంటో అర్థం కావడం లేదు. అవి నేరంలో భాగస్వాములైన వారికి ఇస్తున్నారా లేక బాధితులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల వేళ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ పాత కేసును మళ్లీ తెరపైకి తెచ్చిందని ఆమె ఆరోపించారు. జనగామ జిల్లా జఫర్‌గడ్ పర్యటనలో ఉన్న ఆమె, దివంగత గాదె ఇన్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు.

# మంచు తుపానులో విమాన ప్రమాదం... అమెరికాలో ఏడుగురి మృతి

**అమెరికాలో భారీ మంచు తుపాను**

**టేకాఫ్ సమయంలో కూలిన ప్రైవేట్ జెట్, ఏడుగురి మృతి**

**ఒకరు తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడిన వైనం**

**ఘటనపై ఎఫ్ఏఏ, ఎన్‌టీఎస్‌బీ దర్యాప్తు ప్రారంభం**

**ప్రమాదంతో బాంగర్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేత**

అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. మయానే రాష్ట్రంలో భారీ మంచు తుపాను మధ్య ఓ ప్రైవేట్ జెట్ టేకాఫ్ సమయంలో కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు మరణించగా, ఒకరు తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే, బాంగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బంబార్డియర్ ఛాలెంజర్ 600 ప్రైవేట్ జెట్ ఆదివారం రాత్రి 7:45 గంటలకు టేకాఫ్ అయింది. విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో కలిపి మొత్తం 8 మంది ఉన్నారు. టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే విమానం అదుపుతప్పి తలకిందులుగా పడిపోయింది. వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. టేకాఫ్ క్లియరెన్స్ ఇచ్చిన 45 సెకన్ల తర్వాత "విమానం తలకిందులుగా పడింది" అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ రికార్డింగ్‌లో ఓ వాయిస్ వినిపించడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో అమెరికా తూర్పు తీరంలో తీవ్రమైన మంచు తుపాను కొనసాగుతోంది. బాంగర్ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా మంచు కురుస్తున్నప్పటికీ, విమానాల రాకపోకలు జరుగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ తెలిపారు. సమాచారం అందిన నిమిషంలోపే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ఘటనలో ఏడుగురు మరణించారని, సిబ్బందిలో ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ధృవీకరించింది. నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించింది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయి దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. ప్రమాదం కారణంగా బాంగర్ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు.

# బస్సును ఆపి ప్రాణాలు కాపాడాడు


**ఛాతీలో నొప్పి వచ్చినా బాధ్యతను మరిచిపోలేదు**

**ప్రయాణికులను సురక్షితంగా దింపిన డ్రైవర్**

**ఆస్పత్రికి వెళ్తుండగా గుండెపోటుతో మృతి**

**కట్టవరపు నాగరాజు త్యాగానికి కన్నీటి నివాళి**

చౌటుప్పల్: హఠాత్తుగా గుండెల్లో మొదలైన నొప్పిడ మృత్యువు తనను చుట్టుముడుతోందన్న భావనడ అయినా బస్సులో ఉన్న ప్రయాణికుల భద్రతే ప్రథమ లక్ష్యంగా మారింది. తన ప్రాణాలకంటే విధి బాధ్యతనే ముందుంచుకున్న ఆ డ్రైవర్ చివరికి ప్రయాణికులను కాపాడిడ తానే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన చూసిన వారందరి మనసులను కలిచివేసింది. విజయవాడ సమీపంలోని కామయ్యతోపు ప్రాంతానికి చెందిన కట్టవరపు నాగరాజు (40) విజయవాడ1 డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి విజయవాడ నుంచి హైదరాబాద్‌కు గరుడ బస్సులో ప్రయాణికులతో బయలుదేరారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకునే దశలో, చౌటుప్పల్ సమీపంలో బస్సు నడుపుతుండగానే ఆయనకు తీవ్రమైన ఛాతి నొప్పి మొదలైంది. తనకు అస్వస్థతగా ఉన్నప్పటికీ, వెంటనే పరిస్థితిని అంచనా వేసిన నాగరాజు బస్సును రోడ్డు పక్కకు సురక్షితంగా నిలిపారు. ప్రయాణికులకు ఏ ప్రమాదం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించి, వారిని బస్సు నుంచి దిగేలా చేశారు. డ్రైవర్ చేసిన ఆ సాహసం వల్ల బస్సులో ఉన్నవారంతా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తరువాత సహోద్యోగులు, స్థానికులు ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే నాగరాజు గుండెపోటుతో మృతి చెందారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలోనే ప్రాణాలు విడిచిన ఆయన త్యాగం అందరినీ కంటతడి పెట్టించింది. తమ ప్రాణాలను కాపాడిన డ్రైవర్ ఇక లేడన్న విషయం తెలుసుకున్న ప్రయాణికులు తీవ్రంగా భావోద్వేగానికి లోనయ్యారు. "ఆయన సమయస్ఫూర్తి లేకపోతే పరిస్థితి ఏమై ఉండేదో ఊహించలేం" అంటూ పలువురు కన్నీటితో నివాళి అర్పించారు. విధి పట్ల అంకితభావం అంటే ఏమిటో నాగరాజు తన చివరి క్షణాల్లో కూడా నిరూపించారని స్థానికులు పేర్కొన్నారు.



# సిట్ విచారణకు సంతోష్‌రావు

హరీశ్‌రావు, కేటీఆర్‌లను విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసిన సంగతి తెలిసిందే. అవసరమైతే మరింత విచారణకు కూడా పిలుస్తామని అప్పట్లో సిట్ స్పష్టం చేసింది. రెండేళ్ల క్రితం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో పలువురు పోలీసు అధికారులు అరెస్టయ్యారు. ప్రధాన నిందితుడిగా పేర్కొంటున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్‌రావు గతంలో అమెరికాలో ఉండగా, గత జూన్‌లో స్వదేశానికి తిరిగివచ్చిన తర్వాత దర్యాప్తు వేగం పెరిగింది. ఇటీవల సిట్ బాధ్యతలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌కు ప్రభుత్వం అప్పగించింది. సిట్ దృష్టి ప్రధానంగా ప్రభాకర్‌రావు నియామకంపైనే కేంద్రీకృతమై ఉంది. ఎస్ఐబీ ఐజీగా పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఆయనను నిఘా విభాగాధిపతిగా నియమించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత కీలకమైన నిఘా విభాగ బాధ్యతలను పదవీ విరమణ చేసిన అధికారికి అప్పగించడం అరుదైన పరిణామమని సిట్ భావిస్తోంది. నిఘా విభాగం, ఎస్ఐబీ రెండింటికీ ఒకే వ్యక్తి ఇన్‌ఛార్జిగా ఉండటం ద్వారానే ట్యాపింగ్ జరిగిందని సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ఈ నియామకం ఎవరి నిర్ణయంతో జరిగిందన్నది, ఆదేశాలు ఎవరిచ్చారన్నది తేల్చడమే సిట్ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే అంశంపై కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన ఓఎస్డీగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డిని కూడా సిట్ ఇప్పటికే విచారించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు అదే కోణంలో సంతోష్‌రావును ప్రశ్నించేందుకు సిద్ధమైంది. ఇదిలా ఉండగా, సిట్ నోటీసులపై సంతోష్‌రావు స్పందించారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, విచారణకు హాజరై పూర్తిస్థాయిలో సహకరిస్తానని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సంతోష్‌రావు విచారణతో ఈ కేసు దర్యాప్తు ఎటువైపు మలుపు తిరుగుతుందన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో పెరుగుతోంది.

# మాదకద్రవ్య ముఠాలపై కఠిన చర్యలు

ఎదుర్కొనేందుకు అవసరమైతే ఎక్సైజ్ శాఖకు కూడా ఆయుధాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలనలో పెట్టిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గంజాయి ముఠా కారుతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను సోమవారం మంత్రి జూపల్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో సౌమ్య చూపిన ధైర్యం, విధుల పట్ల ఆమె చిత్తశుద్ధికి నిదర్శనమని ప్రశంసించారు. సౌమ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి, ఆమెతోపాటు కుటుంబానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఆమె కోలుకున్న తర్వాత ఆరోగ్య పరిస్థితిని బట్టి విధులు కేటాయిస్తామని, ఒకవేళ విధులు నిర్వహించలేని పరిస్థితి వచ్చినా ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. సౌమ్య ఉద్యోగంపైనే ఆమె కుటుంబం ఆధారపడి ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కేసులపై వేగవంతమైన దర్యాప్తు**

సౌమ్యపై దాడి ఘటనకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని చెప్పారు. దర్యాప్తును వేగవంతం చేసి నిందితులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,354 కేసుల్లో 2,457 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, 5,196 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిజామాబాద్ జిల్లాలో మాత్రమే 70 కేసుల్లో 110 మందిపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

**వైద్య ఖర్చులు ప్రభుత్వమే**

కానిస్టేబుల్ సౌమ్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యులను ఆదేశించారు. నిమ్స్‌లో సౌమ్యను పరామర్శించిన ఆయన, ఆమె వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. మంత్రి వెంట ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, నిమ్స్ డైరెక్టర్ డా.భీరప్ప ఉన్నారు.

# సొంత గూటికి అరూరి రమేశ్

వరంగల్: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ తిరిగి తన సొంత రాజకీయ గూటి బీఆర్ఎస్‌లో చేరనున్నారు. సోమవారం బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆయన, బీఆర్ఎస్ అధిష్టానం ఆహ్వానం మేరకు త్వరలోనే పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్టు సమాచారం. ఈ మేరకు ఆయనతో పాటు పలువురు స్థానిక నాయకులు, అనుచరులు, అభిమానులు కూడా గులాబీ పార్టీలో చేరే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అరూరి రమేశ్ బీఆర్ఎస్‌లో చేరనున్న విషయం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక రాజకీయాల్లో ఆయనకు ఉన్న ప్రభావం దృష్ట్యా ఈ చేరిక బీఆర్ఎస్‌కు బలాన్ని చేకూర్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. అరూరి రమేశ్ గత ఏడాది మార్చిలో బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత పార్టీ లోపల ఆశించిన స్థాయిలో రాజకీయ ప్రాధాన్యం లభించకపోవడం ఆయనలో అసంతృప్తిని పెంచినట్టు తెలుస్తోంది. బీజేపీలో క్రియాశీల పాత్ర తగ్గిపోవడం, రాజకీయ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొనడంతో తిరిగి బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపినట్టు సమాచారం. గతంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించిన అరూరి రమేశ్ మళ్లీ గులాబీ పార్టీలో చేరడం స్థానిక నాయకుల్లో ఉత్సాహాన్ని కలిగిస్తోంది. అధిష్టానం నిర్ణయంతో త్వరలో అధికారికంగా పార్టీలో చేరే తేదీ ఖరారయ్యే అవకాశం ఉందని, ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు భారీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది.


# రాజకీయ కక్షతోనే ట్యాపింగ్ విచారణ

సాగుతోందని ఆరోపించారు. "ఫోన్ ట్యాపింగ్ విచారణ ఒక అట్టర్ ఫ్లాప్ టీవీ సీరియల్‌ను తలపిస్తోంది. అసలు బాధ్యులైన అధికారులను పక్కన పెట్టి, కేసుతో ఎలాంటి సంబంధం లేని ప్రతిపక్ష నేతలను వరుసగా విచారణకు పిలుస్తున్నారు. ఇది న్యాయ విచారణ కాదు.. పూర్తిగా అటెన్షన్ డైవర్షన్ రాజకీయమే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గతంలో ఇదే కేసు పేరుతో మాజీ మంత్రి హరీశ్‌రావును, తనను విచారించినా ఎలాంటి ఫలితం దక్కలేదని కేటీఆర్ గుర్తు చేశారు. "ఏమీ తేలకపోయినా ఇప్పుడు మరోసారి సంతోష్‌కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని నోటీసులు జారీ చేస్తున్నారు. ఇది ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదు" అని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులపై ఒత్తిడి తెచ్చేందుకే దర్యాప్తు సంస్థలను వాడుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజలకు నిజాలు చెప్పకుండా, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి కేసులను తెరపైకి తీసుకొస్తున్నారని అన్నారు. ఈ పరిణామాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై మంగళవారం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి బొగ్గు కుంభకోణానికి సంబంధించిన అంశాలపై వినతిపత్రం అందజేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇదిలా ఉండగా, సంతోష్‌కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని భారాస నేతలు టి. హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, దాసోజు శ్రవణ్ తదితరులు కూడా వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు రాజకీయ రంగు పులుముకుంటోందని వారు విమర్శించారు.



# జర్నలిస్టుల గొంతుకగా నిలిచిన నాయకుడు..

# ఘనంగా కొత్త లక్ష్మణ్ పటేల్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్, జనవరి 26 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడు, పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులు, మున్నూరు కాపు సంఘ ప్రతినిధులు, సామాజిక నాయకులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరై ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కొత్త లక్ష్మణ్ పటేల్ సేవలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మున్నూరు కాపు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న నిరంతర పోరాటం ప్రశంసనీయమని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం ఆయన చేపడుతున్న ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు.

జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలతో కొత్త లక్ష్మణ్ పటేల్?ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం భవిష్యత్తులో మరింత బలంగా పోరాడతానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పెరుక రమేష్ పటేల్, స్టేట్ కో-ఆర్డినేటర్ దాదె వెంకట్ పటేల్, పగడాల వెంకటేష్ పటేల్, రమేష్ పటేల్ వంగల, బొల్లోజి అరుణ్ కుమార్ పటేల్, తోట ఆంజనేయులు పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



## హుస్నేనాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మేటి పాండును అధిక మెజార్టీతో గెలిపించండి

కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

:- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణం 14వ వార్డు హుస్నాబాద్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మేటి పాండు యాదవును అధిక మెజార్టీతో గెలిపించి హుస్నేనాబాద్ కాలనీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే యాదవ సంగం భవనానికి 20 లక్షలు కేటాయించడం జరిగిందని, ముదిరాజ్ భవనానికి 10 లక్షలు కేటాయించడం జరిగిందని, మహిళా భవనం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే డ్రైనేజీ సమస్యలు గానీ గ్రంథాలయం, ఓపెన్ జిమ్ము రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తా అని మాట ఇవ్వడం జరిగిందన్నారు. హుస్నాబాద్ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా తుమ్మేటి పాండు యాదవ్ బరిలో ఉంటున్నాడని, అన్ని వర్గ కుల పెద్దలు ఏకమై మంచి మెజార్టీతో గెలిపించుకొని హుస్నేనాబాద్ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవి కుమార్ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.



## ఉచిత వైద్య శిభిరం ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఆరోగ్యవంతులుగా ఎదగండి

– కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణం లోని స్థానిక హోసింగ్ బోర్డు కలని లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి బిక్షపతి నరేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా విచ్చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని ఆరోగ్యవంతులుగా ఎదగాలని ఆయన తెలిపారు. ఈ శిభిరం లో కంటి సమస్య లో దంత సమస్య ఆరోగ్య సమస్య ల తో బాధ పడుతున్న ప్రజలు ఉచిత వైద్యం,మందులు, ఉచిత కండ్ల అద్దాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయం సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవి కుమార్, కూర వెంకటేష్, ఆమనాథ్,ఉల్లా ఈరాపాక నర్సింహా, కౌసర్ తదితరులు పాల్గోన్నారు.

## కుమ్మరి వాడలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణంలో స్థానిక కుమ్మరి వాడలో కుమ్మరి సంఘం కమిటీ హాల్ నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇట్టి హామీపై కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ భువనగిరి పట్టణ అధ్యక్షుడు చిన్నగారి బాలరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కుమార సంఘం జిల్లా నాయకులు మరియు పట్టణ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుదీర్, గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్. కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, అక్కినేనిపల్లి నరసింహారావు గారు. మాజీ కౌన్సిలర్ లైక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ పడగల ప్రదీప్,ధర్మశాల కమిటీ చైర్మన్ మంచికంటి కృష్ణమూర్తి, పట్టణ పుర ప్రముఖులు జిల్లా గ్రంథాలయ సిబ్బంది. గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



## భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు జాతీయ పతాకావిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు గౌరవించాలని, పాటించాలని, ప్రతీ పౌరుడు రాజ్యాంగ బద్ధుడై ఉండాలని తెలియచేసారు. ఆ తదుపరి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు వి వి గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామ్ సుందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతి రావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి వి గౌడ్, కార్యదర్శి డా. బోల్లేపల్లి కుమార్ మరియు సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, ప్రభుత్వ న్యాయవాదులు పాల్గొన్నారు. కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో రోడ్ సురక్ష అభియాన్, బాల్య వివాహల నిషేధంపై నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సర్టిఫికెట్స్ అందచేసారు.

## అక్రెడిటేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్టా?

- 'ప్రెస్' స్టిక్కర్ నిబంధన సరికాదు
- టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ): అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమీషనర్ హుకుం జారీ చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. జర్నలిస్టులను, జర్నలిజం వృత్తికి అవమానించే విధంగా జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలకు గుర్తింపు కార్డుగా జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,అటు వారి వృత్తి స్వేచ్ఛకు భంగం కలిగేదిగా, అవమానకరంగా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మంది జర్నలిస్టులకు మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు, పత్రికల్లో పనిచేస్తున్న చాలా మంది జర్నలిస్టులు వారి వారి మీడియా సంస్థల గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు. వీరందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను సమాజంలో జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి వేరే రూల్స్ పెట్టి నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తాము వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన నిబంధనా సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొంది లక్షలాది రూపాయల పెట్టుబడితో నడుస్తున్న అనేక చిన్న మధ్య తరహా పత్రికలు రాష్ట్ర ప్రభుత్వ ఎంపానల్మెంట్ కాక, అక్రెడిటేషన్ కార్డులు లేక చితికిపోతున్నాయని, అటువంటి పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే పద్ధతిలో ఇలాంటి నిబంధనలు విధించడం అన్యాయమని ధ్వజమెత్తారు. రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ ద్వారా వెలువడిన ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం 27 జనవరి 2026

# అక్రెడిటేషన్ల జీవో సవరణ అభినందనీయం

- సవరణ సమూలంగా జరగలేదు
- నియోజకవర్గ స్థాయి, కేబుల్ చానెల్ రిపోర్టర్లకు మొండిచేయి
- టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో తప్పుల తడకతో జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవోను 252 ఎట్టకేలకు సవరించడం అభినందనీయమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పేర్కొన్నారు.అయితే ఈ జీవో సవరణ సమూలంగా జరగలేదని,కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని ఆయన అన్నారు. జీవో 252 జారీ చేసిన వెంటనే ఇది పూర్తిగా తప్పుల తడకగా, జర్నలిస్టులకు నష్టం కలిగే విధంగా ఉందంటూ తాము జీవో విడుదలైన రోజే స్పందించి వ్యతిరేకించామని, ఈ జీవోను వెంటనే సవరించాలని డిమాండ్ చేశామని ఆయన తెలిపారు. ఆ తర్వాత జర్నలిస్టు సంఘాల జేఏసీతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి రాష్ట్ర సమాచార శాఖ మంత్రికి, కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, జీవో 252 ను సవరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని కూడా ప్రభుత్వానికి హెచ్చరిక చేశామని తెలిపారు. ఎట్టకేలకు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నెల 10న జర్నలిస్టు సంఘాలతో సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేశారని, ఈ సమావేశానికి టీడబ్ల్యూజేఎఫ్ సంఘం నుంచి తాను హాజరయ్యానని, ఆ సమావేశంలో తాము పెట్టిన డిమాండ్లలో కేవలం రెండు, మూడు అంశాలను మాత్రమే ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని జీవో 252 ను సవరించడం జరిగిందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే ఇవ్వాలన్న డిమాండ్ కు అంగీకరించి సవరణ జీవో జారీ చేశారని, అదే విధంగా మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు అక్రెడిటేషన్ కార్డులిస్తామని పేర్కొనడంతో పాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని సవరణ జీవోలో ప్రకటించడం అభినందనీయమని, ఈ సవరణ విషయంలో తమ సంఘం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తుందని మామిడి సోమయ్య తెలిపారు. అయితే ప్రస్తుతం సవరించిన జీవో ప్రకారం గతంలో వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు వస్తాయనే నమ్మకం కూడా లేదని, కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి పాత జీవో 239 ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యను తగ్గించకుండా చూడాలని టీడబ్ల్యూజేఎఫ్ కోరుతుందని అన్నారు.



### కేబుల్ చానళ్ళు, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మొండి చేయి

అక్రెడిటేషన్ల జీవో 252 సవరణలో జర్నలిస్టులకు పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదని, కేబుల్ చానళ్ళకు, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండి చెయ్యి చూపించడం జరిగిందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐ అండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి కార్డులు ఇచ్చేవారని, ఇప్పుడు కనీసం అదే పద్దతిలో ఇవ్వాలన్న విషయాన్ని తాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవో లో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. అదే విధంగా నియోజకవర్గ స్థాయి అక్రెడిటేషన్లు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. తాను మా యూనియన్ పరంగా తమ అభిప్రాయాన్ని గట్టిగా చెప్పినప్పటికీ కేబుల్ చానల్ రిపోర్టర్లకు, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు ఇచ్చే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని మామిడి సోమయ్య తెలిపారు.



## 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు

జూబ్లీహిల్స్ 26 జనవరి వాయిస్ టుడే )కార్మిక నగర్ డివిజన్ హెచ్ఎఫ్ నగర్ లో ఉన్న సెంట్రింగ్ యూనియన్ సభ్యులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండా ఎగరావేశారు..ఈ కార్యక్రమం లో సెంట్రింగ్ ప్రెసిడెంట్.. యాదగిరి చెర్మన్.. మహమ్మద్ అహ్మద్. సయ్యద్ ఫరూక్.. .. కోలన్ కృష్ణ.. ముజీబ్.. రామారావు. ఖదీర్.. రాకేష్ ఇతరులు పాల్గున్నారు..



## 77వ గణతంత్ర దినోత్సవం..

జూబ్లీహిల్స్ 26 జనవరి (వాయిస్ టుడే): వెంగల్ రావు నగర్ డివిజన్ లోని వేలంకి ఫుడ్స్ దగ్గర.. వెంగళరావు నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ దగ్గర.. వెంగళరావు నగర్ చౌరస్తాలో.. వాటర్ ట్యాంక్ దగ్గర.. కళ్యాణ్ నగర్ చౌరస్తాలో.. ఏ జి కాలనీ సాయిబాబా టెంపుల్ దగ్గర జాతీయ జెండాను ఎగరవేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి అత్యంత గర్వకారణమైన రోజు. అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా మనకు లభించిన స్వేచ్ఛకు రాజ్యాంగంరూపుదిద్దుకున్న మహత్తర ఘట్టమే ఈ గణతంత్ర దినోత్సవమని అన్నారు..ఈ గణతంత్ర దినోత్సవంసందర్భంగా..దేశ ఐక్యతను కాపాడుదాం..రాజ్యాంగ విలువలను గౌరవిద్దాం, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిద్దమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.నాగార్జున రెడ్డి.. కాలనీ కమిటీ సభ్యులు. ప్రజా ప్రతినిధులు.. కార్యకర్తలు.. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## 77వ గణతంత్ర దినోత్సవం సంబరాలు

జూబ్లీహిల్స్.26 జనవరి : షేక్ పేట్ డివిజన్ లో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, పీజేఆర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన చిన్న శ్రీశైలం యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, భూతం బాలకృష్ణ, షేక్‌పేట్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ రఘునందన్, లడ్డు, రాయల్ ప్రభాకర్, బాబూరావు, విగ్నేష్, రమేష్, జీవన్, ముజీబ్ భాయ్, అనిత, సోనీ యాదవ్, జ్యోతి మరియు షేక్?పేట్ డివిజన్?కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.



## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉప్పల్ డివిజన్‌లో ఘనం

### ఉప్పల్ కార్పొరేటర్ మందముల్లా రజిత పరమేష్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- 77వ గణతంత్ర దినోత్స?వ వేడుకలు ఉప్పల్ డివిజన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పలు కాలనీ ,బస్తి లలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

## భారత 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ లో పాల్గొన్న రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమాల్లో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, జనవరి 26వ తేదీ భారతదేశానికి అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలన నుండి విముక్తిని గుర్తు చేసే స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుగా గణతంత్ర దినోత్సవం నిలుస్తుందని తెలిపారు. భారత సార్వభౌమత్వం, సమగ్రత మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, ముత్తినేని జగదీష్, రేపు నరసింహ, కుమారస్వామి, బాలకృష్ణ, ఉప్పలయ్య, నారాయణ దాసు, సురేష్, పడిగం నగేష్, కల్మకల లింగం, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అంబటి భాగ్యలక్ష్మి, రాము, వీణ, బొడ్డుపల్లి ఆనంద్, దయాకర్ రెడ్డి, పర్వతాలు,సురేష్,మురళి, కాలనీ వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.



## బిజెపిపార్టీ కార్యాలయం ముందు బిజెపి నేత ఏనుగుల తిరుపతి జాతీయ జెండా ఆవిష్కరణ

కంటోన్మెంట్: జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో బిజెపి సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి పార్టీ కార్యాలయం ముందు “77”వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం హెచ్ ఏ ఎల్ పార్క్ ,హరిజన బస్తీ,అంజయ్య నగర్ పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ స్వాతంత్ర్య సమరయోధులను,అమర వీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను నెమరవేసుకున్నారు.అలాగేవారికి నివాళులు అర్పిస్తూ రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ రాజ్యాంగ ఫలాలను చిట్ట చివరి ప్రతి భారతీయునికి అందే విధంగా కేంద్రం సాహసోపేతమైన కారి క్రమాలు నిర్వహిస్తున్నారు. డివిజన్ లో ప్రతి ఒక్కరికీ గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అంజయ్య నగర్లో ఉన్న దర్శన్ పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు గణతంత్ర వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు మెమొంటోలు,సర్టిఫికెట్స్ అందజేశారు.ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సత్యమూర్తి,వేణుగోపాల్ రెడ్డి, శేఖర్,అంజన్న,వెంకటేష్, రమేష్,హర్జీత్ సింగ్,సందీప్, అశోక్,మల్లేష్,రాజు,వరుణ్, సంపత్,అరుణ్,శ్రీకాంత్, నర్సింహా,ప్రమోద్, మల్లికార్జున్,బబ్లు,సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గణం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ సిఐ భాస్కర్, ట్రాఫిక్ సిఐ నాగరాజు, బాబయ నాయక్, ఎస్ఐలు మాధవ రెడ్డి, మధు, రమేష్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు దొంతుల వెంకటరామిరెడ్డి, కూకుట్ల నరోత్తం రెడ్డి, మండవ శ్రీశైలం, వేముల తిరుపతిరెడ్డి, పల్లా మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, గ్యారంపల్లి శివాజీ, దాసరాజు, కోడికంటి శ్రీనివాస్, జర్నలిస్టులు శ్రావణ్,నాగరాజు, కర్ణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్

కంటోన్మెంట్ జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ ఆరో వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాంపురం, తాడుబంద్, నందమూరి నగర్, సిక్ విలేజ్, రెడ్డి కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 18 జాతీయ పథకాలను కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యుడు పాండుయాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో దీనానాథ్ యాదవ్, బాల్ రెడ్డి, కృష్ణ, జయరాం, విశ్వనాథ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**



కూకట్‌పల్లి; జనవరి 26(వాయిస్ టుడే): జాతీయ పతాకాలతో భారీ ర్యాలీ – దేశభక్తి నినాదాలతో మార్మోగిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, అలాగే పార్టీ నేత పి. జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, “ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే సోమవారం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడం ప్రతి భారతీయుడికి గర్వకారణం” అని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. “భారత్ మాతాకీ జై”, “జైహో కాంగ్రెస్” వంటి దేశభక్తి నినాదాలతో కూకట్ పల్లి నియోజకవర్గం మార్మోగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్?ఎస్?యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



## రోజుకు ఒక రూపాయి పోస్టర్ ఆవిష్కరణ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అం సీసీడ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతనంగా అందిస్తున్న రోజుకు ఒక రూపాయి ఆర్థిక భరోసాకు సంబంధించిన పోస్టర్ మరియు బాండ్ ఆవిష్కరణ చేయడమైనది. ఈ భరోసా వలన యాదాద్రి జిల్లా లో ఫోటో గ్రాఫర్స్ అందరికి ఆర్థిక సహాయం అందుతుంది తన కుటుంబ సభ్యులకు కూడా సహాయ అందించే దిశాగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగ.చంద్రశేఖర్. జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా.హరిరెడ్డి .రాష్ట్ర ఉపాధ్యక్షులు యమల.అప్పల రెడ్డి . జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని.గణేష్ , జిల్లా ఉపాధ్యక్షులు చాట్లపల్లి.సిద్దు పందిరి రమేష్ , జిల్లా్ా=ా భేతి రవి కుమార్ , రామన్నపేట్ా=ా భాషమల్ల సంతోష్ కుమార్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే.శ్యామ్ ప్రధాన కార్యదర్శి కందోజు.రవి కిరణ్ , భోగ.శేఖర్, సంతోష్, స్వామి నాయక్, యాదగిరిగుట్ట మండల ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు,



## జనసేన పార్టీ కార్యాలయం ఐదవ ఫేస్ కెపిహెచ్‌బి కాలనీ ఘనంగా వేడుకలు

**– తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్**

కూకట్ పల్లి; జనవరి 26(వాయిస్ టుడే): 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర నాయకులు. కూకట్‌పల్లి కెపిహెచ్‌బి కాలోని 5వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయం లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ విచ్చేసి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనసైనికులు, వీర మహిళల సమక్షం లో జాతీయ జెండా ఆవిష్కరించారు .అనంతరం పారిశుద్ధి కార్మికులను శాలువాతో సత్కరించి గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మచ్చ సుధాకర్, శిరీష మరియు వివిధ నియోజకవర్గా నాయకులు, జనసైనికులు, విరమహిళలు పాల్గొన్నారు.



## మాంకేశ్వరీ నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తార్నాక డివిజన్ నగర్ లో జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ కార్పొరేటర్ ఆలకుంట హరి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలు ఆలోచించి బస్తీ వాసులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ చైర్మన్ సత్యనారాయణ, ప్రెసిడెంట్ నరేష్ కుమార్, ఇస్మాయిల్, బాలరాజ్, వేణు, నరేష్, శివరాజ్, నవీన్, ప్రసాద్, మల్లేష్, మహేష్, నరేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సాగర్ల మట్టయ్యకు ఉత్తమ ఉద్యోగ అవార్డు




నాచారం (వాయిస్ టుడే):నాచారం పోలీస్ స్టేషన్‌లోని హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సాగర్ల మట్టయ్యకు ఉత్తమ ఉద్యోగ అవార్డుకు ఎంపికయ్యారు. రిపబ్లిక్ డే సందర్భంగా మేడ్చల్ మల్కాజిరి కలెక్టర్ మిక్కిలేనేని మను చౌదరి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పోలీసు విభాగంలో 23 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో నిజాయితీ క్రమశిక్షణ అంకితభావం ఉత్తమ సేవను గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని పొందిన మట్టయ్యను నాచారం పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.




## జనతా నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శ్రీ చైతన్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ**

**- అసోసియేషన్ అడ్వైజర్లు ఎం. ఐలయ్య, కే. శ్రీనివాస్**

**- అసోసియేషన్ అధ్యక్షులు ఈ. కుమార్**

కూకట్ పల్లి; జనవరి 26(వాయిస్ టుడే): భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్?పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని జనతా నగర్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జనతా నగర్?లోని శ్రీ చైతన్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అడ్వైజర్లు ఎం. ఐలయ్య, కే. శ్రీనివాస్ పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే అసోసియేషన్ అధ్యక్షులు ఈ. కుమార్, సభ్యులు ఈ. శ్రీశైలం, కే. కుమార్, ఎం. బాలరాజ్, శ్రీను, జిల్లా శంకర్, కే. దినేష్, ఏ. రాఘవేందర్, ఎం. చంద్రశేఖర్, జిల్లా కోటేష్, రాజు తదితరులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి నినాదాలు మార్మోగగా, రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సవ వాతావరణంలో జరుపుకున్నారు.



దోమలగూడ పోలీస్ స్టేషన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని గాంధీనగర్ ఏసిపి యాదగిరి ఆవిష్కరించారు. ఎస్హెచ్ఓ అమ్జద్ అలీ, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, విజయ, ప్రసన్న, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## డివిజన్‌లోని పలుబస్తీలలో జాతీయ జెండ ఆవిష్కరణ

**కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

కంటోన్మెంట్: జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతాల్లో “77”వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ కార్యాలయంతో పాటు కాలనీలు బస్తీలలో జాతీయ జెండాను కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆవిష్కరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాదిరాయి వేశారని అన్నారు. గణతంత్ర రాజ్యాంగ భారతదేశం ప్రపంచంలోకెల్లా గొప్ప దేశంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ దేశాలలో గొప్పగా గణతంత్ర రాజ్యాన్ని నిర్మించిన ఆనాటి స్వాతంత్ర సమరయోధులు మేధావులను ఆయన స్మరించుకున్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అలాగే గ్రీన్ వుడ్ స్కూల్,చెక్? పోస్ట్ ఆటో స్టాండ్,శ్రీ సాయి కాలనీ,ఆర్ ఆర్ నగర్,ఓల్డ్ ఏజ్ హోమ్, హెచ్ఐఎల్ పార్క్ ,నాయక్ ఆటో స్టాండ్ ,శంకర్ ఎంక్లేవ్ , గౌరీ నగర్,పివి ఎంక్లేవ్,వెస్లీ టీచర్స్ కాలనీ,మైనార్టీ స్కూల్,సీనియర్ సిటిజన్ పార్క్ లో,రోడ్ నెంబర్ 3 ఆటో స్టాండ్,సాయి నారాయణపూరి కాలనీ,ఎస్సీ బస్తీ ఓబిసీ,మాలబస్తీ కమ్యూనిటీ హాల్, శాంతినికేతన్ కాలనీ, బృందావన్ కాలనీ,అస్మత్ భారత్ మాత భవన్,ఫ్రెండ్స్ కాలనీ,పందుల బస్తీ చౌరస్తా, కోయబస్తి,ఎల్?బీ నగర్, ఎల్బీనగర్ లలిత హౌస్, గంగపుత్ర సంఘం,డాక్టర్ సుధాకర్ పాస్టర్,అస్మత్ పెట్ ఎస్సీ బస్తీ,సెంట్రింగ్ కార్యాలయం,సమత నగర్ లో తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ బాయ్,సెక్రెటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్,సీనియర్ నాయకులు కర్రె జంగయ్య,గడ్డం నర్సింగ్ రావు,బిసి సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రీ యాదగిరి, పిట్ల రాజు,బాల్రాజ్,శ్రీనివాస్ రెడ్డి,యువ నాయకుడు ముద్ద మల్లికార్జున్ యాదవ్,ముద్దం సాయిబాబా యాదవ్,నాగేష్, బాలరాజ్,ఉదయ్ రాణి,రాజు గౌడ్,సలీం బాయ్,ఇమ్రాన్ భాయ్,జె కే బాయ్,అల్తాఫ్ రాజా,షర్ఫుసోఫీ, జనాభాయ్,దేవేందర్,షకీల్ , మల్లేష్ యాదవ్,వేంకట్, చంద్రయ్యా.శ్యామ్,మున్నా, మోహన్,చందు యాదవ్, శేఖర్ యాదవ్,అశోక్, మణిరత్నం సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు కాలనీవాసులు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్‌ఎంసి వర్కర్‌ను మేయర్‌గా గెలిపించడమే ఆర్పీఐ పార్టీ లక్ష్యం

నాచారం (వాయిస్ టుడే): రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఆర్పిఐ (భీమ్ రావ్అంబేద్కర్) పార్టీ మేయర్ అభ్యర్థి గా జిహెచ్ఎంసి వర్కర్ ను గెలిపించడమే తమ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం తార్నాక లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆవరణలో 77 గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జిహెచ్ఎంసి వర్కర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ఇంచార్జి మేజర్ డాక్టర్ చంద్రకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ భూస్వాములు సంపన్నుల ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి జిహెచ్ఎంసి పరిధిని విస్తరించి 300 వార్డులు చేశాడని లక్షల కోట్ల రూపాయల సంపాదన ధ్యేయంగా ఈ విస్తరణ జరిగిందని జిహెచ్ఎంసి లో ప్రభుత్వ భూములను సంపదను పేదలకు పంచి హైదరాబాద్ ను దేశ రెండో రాజధానిగా ఢిల్లీ స్థాయిలో అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేయడమే తమ పార్టీ విధానమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, మహిళా వింగ్ అధ్యక్షులు కావేరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఏజాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంటా బాబు, అసైన్డ్ భూముల రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, ఎస్.టి వింగ్ రాష్ట్ర అధ్యక్షులు కీలాష్ నాయక్ తో పాటు బల్దియా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి కొండపైన గణతంత్ర దినోత్సవ వేడుకలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం చైర్మన్. డి వో భాస్కరరావు. ఏఈఓ . టెంపుల్స్ సిబ్బంది. ఆర్ ఐ శేషగిరిరావు ఎస్సై రవి. ఏ ఎస్ ఐ. నాగేశ్వరరావు. కనకయ్య. శ్రీనివాస్ రెడ్డి. మాణిక్ ప్రభు. పోలీస్ సిబ్బంది. హోంగార్డ్ సిబ్బంది. ఔట్సోర్సింగ్ సిబ్బంది. వేద పాఠశాల విద్యార్థులు77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. భారతదేశానికి అత్యంత గర్వ కారణమైన రోజు. అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా మనకు లభించినరూపుదిద్దుకున్న మహాతర గటమ్మే గణతంత్ర దినోత్సవం అని అన్నారు ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ ఐక్యతను కాపాడుదాం రాజ్యాంగ విలువలను గౌరవిద్దాం దేశాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు నడిపిద్దాం.



మాజీ గవర్నర్ బండారు దత్తాత్రయ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని రామ్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బండారు విజయలక్ష్మి, నేతి రాజేశ్వర్ రావు, సాయి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 251 డివిజన్ వసంత్ నగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు**

కూకట్ పల్లి;జనవరి 26(వాయిస్ టుడే): దేశభక్తితో మార్మోగిన వసంత్ నగర్... జాతీయ జెండా ఆవిష్కరణతో ఉత్సాహభరిత వాతావరణం 251 డివిజన్ వసంత్ నగర్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశభక్తి ఉట్టిపడేలా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేశంబత్తుల సుధా రవి ఆధ్వర్యంలో నిర్వహించగా కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యత వహించాలన్నారు. గణతంత్ర దినోత్సవం దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్య శక్తిని గుర్తు చేసే మహత్తర దినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, గురుప్రసాద్, నాగేశ్వరరావు, విజయన్న, పద్మయా, కోటేశ్వరావు, మల్లేష్, మధు, పవన్, రమేష్, కామేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జాతీయ గీతాల నినాదాలతో, దేశభక్తి నిండిన వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి



## తార్నాక డివిజన్‌లో డిప్యూటీ మేయర్ జాతీయ జెండా ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాక డివిజన్ పరిధిలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం తో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ మేయర్ మాట్లాడారు భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీరులను స్మరించుకుంటూ, ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వమే భారతదేశ బలమని పేర్కొన్నారు. నగర అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిహెచ్ఎంసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జే.రామకృష్ణ

సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని వార్డు 5, వార్డు 2, వార్డు 1,వార్డు 8 లలో గణతంత్ర దినోత్సవంలో పాల్గొని జాతీయ జెండా ఎగురవేసిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జన్యావుల రామకృష్ణ, బిజెపి నాయకులు విజయానంద్, సతీష్ , రాకేష్, శ్రవణ్, సంతోష్, సచిన్, కిరణ్, అశోక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, బౌద్ధనగర్ పార్క్ మిల్క్ బూత్, వారసిగూడ చౌరస్తా, బౌద్ధనగర్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ నయాకురాలు కంది శైలజ జెండాను ఆవిష్కరించారు. కంది నారాయణ,రాజేష్,పాక సాయి, కలీం, కుమార్, మల్లేష్, వినోద్, బాబా, భరద్వాజ్, అనసూయ, లత, ఫరీదా, సుమలత, సుజాత, రేణుక, మంజుల,గీత,బాబిత,నందిత,సుకుమారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి

సికింద్రాబాద్, జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వాహకుల ఆహ్వానం మేరకు పద్మారావు నగర్ డివిజన్ పరిధిలోని న్యూ బోయగూడా, వాకర్స్ టౌన్, చిదానందం కాలనీ, భోలక్పూర్ లోని బాబు జగ్జీవన్ రామ్ సంఘం ప్రాంతాలలో ఏర్పాటుచేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి చిన్నారులకు స్వీట్స్ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు ఏసూరి మహేష్, మహేందర్ కుమార్, పి. సుధాకర్, రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి, జనార్ధన్, సదానంద్, తదితరులు ఉన్నారు.











## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నిమ్మ నాగలక్ష్మి

సికింద్రాబాద్, జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భోలక్ పూర్ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు నిమ్మ నాగలక్ష్మి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు మిఠాయిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిషన్ గుప్తా, మునేష్, శ్రీనివాస్, సత్యం సంతోష్ వర్మ భగీరథ తదితరులు ఉన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆలయ అధ్యక్షుడు బొడ్డు మహేష్



సికింద్రాబాద్, జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని న్యూ బోయగూడా లోని రైల్వే ట్రాక్ పక్కన ఉన్న సాయిబాబా మందిరం ప్రాంగణంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు మహేష్ కమిటీ సభ్యులతో కలిసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు అనంతరం చిన్నారులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కరుణాకర్ (పాండు), స్వామి, మహేష్ గౌడ్, పరుశురాం, సాయినాథ్, శంకర్, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంజన ప్లే స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర జాతీయ పతాక ఆవిష్కరణ



సికింద్రాబాద్, జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోండా మార్కెట్ మారుతి వీధిలో ఉన్న సంజనా ప్లే స్కూల్లో చిన్నారులు జాతీయ పతాకాన్ని భక్తిశ్రద్ధలతో ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పాఠశాల సిబ్బంది వారికి మిఠాయిలను పంచిపెట్టారు.

## జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



కూకట్ పల్లి; జనవరి 26(వాయిస్ టుడే): విద్యార్థులకు బహుమతుల ప్రధానం పాపిరెడ్డి నగర్?లోని శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజ్ఞా స్కూల్ కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు శ్రీధర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ"సోమవారం మనం స్వేచ్ఛగా, సంతోషంగా జీవిస్తున్నామంటే దానికి ప్రధాన కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే. ప్రతి భారతీయుడు ఆయన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి హనుమంత రెడ్డి, చర్ల రామకృష్ణా రెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామి రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, తడికల రాజీ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, వీరన్న, రొండ్ల రవీందర్ రెడ్డి, సాయి బాబా, రమేష్ గుప్త, దొడ్ల సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, తిరుపతి రెడ్డి, నరహరి గౌడ్, డాకురి రాజేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెస్త్రీ, జైపాల్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, రాములు, మల్లారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్, నాగరాజు, రవి, దామోదర్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, మహేష్, కృష్ణా రెడ్డి, ప్రకాష్, సోమి రెడ్డి, రాజు తదితర కాలనీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో పాపిరెడ్డి నగర్ మార్మోగింది.



ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ చౌరస్తా వద్ద జాతీయ జెండా ను ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ ఆవిష్కరించారు. చిలక ఎల్లయ్య మాదిగ, గండి కృష్ణ మాదిగ, గజ్జల వినయ్ మాదిగ, కేశపురం దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న క్రాంతి కాలనీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జండా ను ఎగురవేసి కాలనీవాసులకు**

**శుభాకాంక్షలు తెలిపిన కాలనీ అధ్యక్షుడు మేడ బాపురాజు**



సికింద్రాబాద్/మేడిపల్లి, జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): బోడుప్పల్ చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు మేడ బాపురాజు జాతీయ జండా ను ఎగురవేసి కాలనీవాసులకు రాష్ట్ర ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.ఆ రోజుల్లో వివిధ దేశాల చట్టాలను గౌరవించి మన దేశం యొక్క రాజ్యాంగాన్ని రూపొందించిన రోజు జనవరి 26. అని, కాబట్టి ప్రతీ ఒక్కరు మన రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షుడు గొరిగే నరసింహ,జనరల్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, కోశాధికారి శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ నిలుగొండ వెంకటేష్ గౌడ్,ఉపాధ్యక్షుడు పోలు విక్రమ్ గౌడ్, సంజీవ్, రామరాజు,సంయుక్త కార్యదర్శులు రవీందర్, శివరాత్రి నరేష్, సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ చారి, సతీష్,సాంస్కృతిక కార్యదర్శిలు నవీన్ రెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, ప్రశాంత్ గౌడ్, మల్గ మల్లేష్ కురుమ, సతీష్, యాదగిరి గౌడ్,ఆర్ల ప్రవీణ్, ప్రవీణ్, కరుణాకర్, మల్లేష్,కాలనీ పెద్దలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు.. అభివృద్ధికి చిరునామా పటాన్చెరు

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్**

**అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు..**

**77 మీటర్ల జాతీయ జెండాతో మార్చ్ ఫాస్ట్**

**4 లక్షల 40 వేల రూపాయల సొంత నిధులచే నగదు బహుమతులు పంపిణీ..**



పటాన్చెరు: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం..ప్రజల అండదండలతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వాలతో కలిసి 77 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన మార్చి ఫాస్ట్ అందర్నీ అలరించింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 4 లక్షల 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, తహసిల్దార్ హరి బాబు, ఎంపీడీవో యాదగిరి, డీఎస్పీ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓలు నాగేశ్వరరావు నాయక్, రాథోడ, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలి : నీలం మధు ముదిరాజ్

**చిట్కుల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఎన్ ఏం ఆర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీ, అంగన్వాడి స్కూల్, హనుమాన్ టెంపుల్, దుర్గమ్మ టెంపుల్, ముదిరాజ్ భవన్, గొల్ల కురుమ సంఘం, జగ్జీవన్ యూత్, గవర్నమెంట్ హాస్పిటల్, చాకలి ఐలమ్మ విగ్రహం, లక్ష్మీ నగర్ కాలనీ, నవ క్రాంతి యూత్, గాంధీ విగ్రహం దగ్గర, మహిళా సంఘం, వెటర్నరీ హాస్పిటల్, హై స్కూల్ లలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దగ్గర చేస్తూ తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లను దశల వారీగా అమలు చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీ కి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.15 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేసిందన్నారు. త్వరలో ఈ నిధులతో అభివృద్ధి పనులు మొదలుపెడతామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థులు, మహిళా, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నైబర్ వుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణను పరామర్శించడానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తెల్లాపూర్ లోని మై ఫేర్ కు వెళ్లే దారిలో నిబంధనలను అతిక్రమించి ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న ఓ కట్టడంపై కాలనీవాసులు వ్యతిరేకిస్తుండగా వారికి మద్దతుగా నిలిచిన రఘునందన్ రావు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గ్రేటర్ కమ్యూనిటీలో వేల రూపాయలు వెచ్చించి ప్లాట్లు కొనుక్కొని ఆనందంగా ఉందామనుకుంటున్న సందర్భంలో పెద్ద పెద్ద కంపెనీలు నిర్మిస్తూ ఓ పక్క పొల్యూషన్, మరోపక్క ఆర్ఎంసి వాహనాలు, ఇక్కడ జరుగుతున్న పను నిర్మాణాలలో రోహింగ్యాలు ఎంతమంది, ఏ దేశస్తులు వీరు కనీసం వీళ్లకు ఆధార్ కార్డు అయినా ఉందా అని చెక్ చేయకుండా ఇక్కడ పోలీసుల వ్యవహార శైలిని తప్పుపట్టారు. కట్టడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో రమణ పై జరిగిన దాడిని ప్రత్యర్థులపై కేసు నమోదు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. జరుగుతున్న కట్టడం రోడ్డుపైకి వస్తే భవిష్యత్తులో దాన్ని తొలగించడం ఒక పెద్ద పంచాయితీ పెట్టాల్సి వస్తదని, ఇప్పుడే దాన్ని కట్టడి చేయాలని హితవు పలికారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం : నీలం మధు ముదిరాజ్

**సొంత నిధులతో లక్ష్మీనగర్ లో ముఖద్వారం, సీసీటీవీల ఏర్పాటుకు శ్రీకారం**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతన కాలనీల అభివృద్ధికి నిరంతరం సంపూర్ణ సహకారం అందిస్తానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లక్ష్మీ నగర్ కాలనీలో తన సొంత నిధులతో నిర్మించతలపెట్టిన ముఖద్వారానికి శంకుస్థాపన చేశారు, సి సి కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నిర్మాణ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ మున్సిపాలిటీ ప్రత్యేక అభివృద్ధికి ప్రభుత్వం 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలో ఈ నిధులతో ప్రజలకు కావలసిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రభుత్వ సహకారానికి తోడు తనవంతుగా కాలనీలకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంతో తన సొంత నిధులతో లక్ష్మీ నగర్ లో కమాన్ నిర్మాణంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందిస్తున్న అని అన్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షులు పాండు, సభ్యులు వెంకటరమణ, పృథ్వీ, నరేష్ బాబు, శ్రీనివాస్ గౌడ్, వినోద్, కిరణ్, శివ రెడ్డి, శాంత కుమార్, మహేష్, మల్లేశం, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నందిగామలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన సర్పంచ్ ఎల్లగొని విక్రమ్ గౌడ్

సంగారెడ్డి జిల్లా,పటాన్‌చెరు : నియోజకవర్గం పరిధిలోని నందిగామ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ ఎల్లగోని విక్రం గౌడ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ శివానందం, ఈవో రాజ్ కుమార్, గ్రామ పెద్దలు మరియు గ్రామ యువతతో కలసి ఘనంగా నిర్వహించారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ నందిగామ గ్రామ ప్రజలకు, దేశ ప్రజలకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, ఈరోజు నందిగామ గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేయడానికి గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు,కమిటీ సభ్యులు మరియు వివిధ సంఘాల నాయకులు, గ్రామ యువత కలిసికట్టుగా బయలుదేరి నందిగామ గ్రామంలో ఉన్న ప్రతి వార్డు కార్యాలయం నుండి అన్ని కులాల సంఘాల కార్యాలయలు, ప్రభుత్వ పాఠశాలలో అందరం కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది అని అన్నారు, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు డీజే ఆటపాటలు, కరాటే విన్యాసాలు, క్రీడలలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు నందిగామ గ్రామం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు, మన భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వసంత్రం రావడం జరిగింది, మనకు పూర్తిగా రాజ్యాంగం రావడానికి 2సంవత్సరాల 11 నెలలు పట్టింది, రాజ్యాంగ ముసాయిద కమిటీ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు, ఆయన నేతృత్వంలో బృందం వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారు, ఆ రోజే 1950, జనవరి 26న అమలులోకి తెచ్చారు, ఆ రోజు నుండి మన భారతదేశంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం గా, జనవరి 26 న గణతంత్ర దినోత్సవ పండుగలను ఘనంగా నిర్వహించుకుంటున్నాము అని అన్నారు.

## దేశభక్తి స్ఫూర్తితో గీతంలో 77వ గణతంత్ర వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం (26 జనవరి 2026న) గాంధీ కూడలిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, దేశభక్తి స్ఫూర్తితో జరుపుకున్నారు. వందేమాతరం ఇతివృత్తంగా, ఆత్మనిర్భర్ భారత్ చొరవతో అనుసంధానించిన ఈ వేడుకలు, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్య విలువలు, స్వావలంబన పట్ల జాతి నిబద్ధతను ప్రతిబింబించాయి. ఉదయం 9.00 గంటలకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ నిర్మాణంలో విద్యా సంస్థల కీలక పాత్రను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. సాంకేతికత, ఆవిష్కరణలు, నిరంతర శ్రేష్ఠత ద్వారా దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలు పోషించే కీలక పాత్రను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తాము ఎంచుకున్న రంగాలలో ప్రపంచ స్థాయి ఫలితాలను సాధించడానికి దృష్టి కేంద్రీకరించి, పట్టుదలతో, నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన కోరారు. విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బందితో పాటు ఎన్ సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కవాతు నిర్వహించారు. గీతం విద్యార్థి విభాగాలైన కళాకృతి, అన్వేష క్లబ్బుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సాహభరితమైన బిహు నృత్యం ఆహూతులను అలరించాయి. ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, భద్రతా సిబ్బందికి వారి అంకితభావ సేవకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గీతం స్టూడెంట్ లైఫ్ నిర్వహించిన ఈ కార్యక్రమం తేనేటి విందుతో ముగిసింది. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, వారందరినీ ఐక్యంగా, దేశభక్తితో ఈ వేడుకలు ఏకం చేశాయి. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు,,గ్రామ పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రేశం గ్రామంలో ఘనంగా మల్లన్న స్వామి జాతర

**ప్రజలపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" కాట శ్రీనివాస్ గౌడ్**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రేశం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగాయి. ఈ ఉత్సవంలో పటాన్?చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారిని ఘనంగా సన్మానించారు.



## రాణి పార్క్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, జనవరి 26: రాణి పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోఠి, బ్యాంక్ స్ట్రీట్ లోని రాణి పార్క్?లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, ఐక్యత మరియు రాజ్యాంగం పట్ల గౌరవానికి ప్రతీకగా జాతీయ జెండాను ఆవిష్కరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. సామాజిక కార్యకర్త ఓంప్రకాష్ తో పాటు బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ రావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఓంప్రకాష్ మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యత యొక్క ప్రాముఖ్యతను మరియు దేశ ఐక్యత, సమగ్రతను కాపాడవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నివాసితులు చురుకుగా పాల్గొన్నారు. కృష్ణ, శ్రీనివాస్, శ్రీరాములు, విజయ్, భాస్కర్ రెడ్డి, ప్రసాద్, లక్ష్మణ్, కిరణ్, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మిద్దెల జితేందర్

హైదరాబాద్ (వాయిస్ టుడే) : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం, చంపాపేట్ డివిజన్?లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన అన్నారు. దేశ సమగ్రత, సౌభ్రాతృత్వం, లౌకికతే భారతదేశానికి ప్రధాన బలమని మిద్దెల జితేందర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన పెంపొందించే మహత్తర సందర్భమని, యువత దేశ నిర్మాణంలో చురుకుగా భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు: యాదగిరి కె.కె., అంజయ్య దాస్, విట్టల్, యాసీన్, చంద్రశేఖర్, సంతోష్, సాయి శ్యామ్, సోనీ, నరసింహ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం 27 జనవరి 2026



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన బాలగోని వెంకటేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్**

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 26 : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ లోని అన్నోజిగూడ లో గల డాక్టర్ ప్రకాష్ రావు నగర్ పదవ వార్డ్ కాలనీలో సోమవారం రోజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలగోని వెంకటేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాలకన్నా అత్యంత పటిష్టమైనదిగా, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడినదిగా పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని కాలనీ అభివృద్ధికి పూర్తిగా కంకణ బద్ధుడునై పనిచేస్తానని కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని వాటి పరిష్కారానికి ఎల్లవేళలా ముందు ఉంటానని తెలిపారు. కాలనీ ప్రెసిడెంట్ కాళీ సూర్యకాంత్ రెడ్డి, మాట్లాడుతూ, సర్వ మానవ సౌభ్రాతృత్వం, సోదర భావం, అట్టడుగు వర్గాల అభివృద్ధి, అన్ని ప్రాంతాల సమగ్ర పురోగతికి అవసరమైన చట్టపరమైన ఏర్పాట్లు భారత రాజ్యాంగంలో సమగ్రంగా పొందుపరచబడ్డాయని తెలిపారు. కాలనీ జనరల్ సెక్రెటరీ సొల్లేటి రఘు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే విధంగా మన రాజ్యాంగ నిర్మాణం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు, అన్ని ప్రాంతాలకు సమానంగా అభివృద్ధి చేకూర్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు సాగుతోందని, ఫలితంగా భారత్ ప్రపంచంలోనే మేటి దేశంగా వెలుగొందుతోందని తెలిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుమూరి వెంకటేష్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రావు, జాయింట్ సెక్రెటరీ పి. తిరుమలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అభిషేక్, ఏం. ఆనంద్ బాబు, పి. ఆనంద్ కుమార్, ట్రెజరర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, కార్తీక్, అడ్వైజర్ చలపతిరావు, సిహెచ్. ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి. శేఖర్ బాబు, ఎం. రాజు రెడ్డి, కాలనీవాసులు యాదగిరి, పవన్, దిలీప్, జగన్, గడ్డం రాజు, మల్లికార్జున్, జస్విక్, భవ్యాన్ష్, కీర్తి, అలేఖ్య మరియు కాలనీ మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ భావంతో ఘనంగా జరుపుకున్నారు.



## క్రాంతి కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 26 : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను క్రాంతి కాలనీ కమిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాంతి కాలనీ అధ్యక్షుడు కత్తుల ముత్యాలు, గౌరవ అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భారతదేశానికి పూర్తి స్వాతంత్రం లభించిన దాన్నే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో ప్రజాసంక్షేమ సంఘం అధ్యక్షుడు బిక్షపతి గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు జయపాల్ రెడ్డి, వెంకటేష్, పిచ్చిరెడ్డి, నాగరాజు, వెంకటరమణ, మనోజు, శ్రీనివాస్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పీర్జాదిగూడలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 26 : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని +ఎవీజ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలు మన ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తదుపరి బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పీర్జాదిగూడ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, బాలరాజు, వరికల శ్రీనివాస్, శ్యామల సాయిలు, శ్యామల నర్సింహా, శ్యామల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, అశోక్, అక్షిత్, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమర్ పటేల్, సత్యం రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరులో ఘనంగా ముగిసిన 36వ మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్**

**విజేతగా నిలిచిన ఎస్సార్ గ్రూపు జట్టు**




పటాన్చెరు (వాయిస్ టుడే): బాల్యం నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవడం మూలంగా మానసిక ధైర్యం, శారీరక దృఢత్వం లభిస్తుందని, నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న 36వ మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర గలిగిన మైత్రి క్రీడా మైదానం రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా నిలిచిందని తెలిపారు. ఎంతో మంది క్రీడాకారులు ఇదే మైదానంలో శిక్షణ పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. పటాన్చెరులో క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. క్రీడలపై ఆసక్తి ప్రతిభ కలిగిన పేద క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా మినీ స్టేడియాలు నిర్మిస్తూ ప్రతి ఒక్కరిలో క్రీడలపై ఆసక్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సర కాలంగా మైత్రి స్టేడియం వేదికగా రాష్ట్ర జాతీయ క్రీడలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. అతి త్వరలో జాతీయస్థాయి మహిళా కబడ్డీ పోటీలు సైతం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం విజేతగా నిలిచిన ఎస్సార్ గ్రూప్, రన్నర్ గా నిలిచిన వన్ ఛాంపియన్ జట్లకు లక్ష రూపాయల నగదు బహుమతుల తో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి, సీనియర్ నాయకులు ప్రకాష్ రావు, గూడెం మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ చారి, పృథ్వీ రాజ్, రాజన్ సింగ్, అశోక్, మల్లేష్ యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గణతంత్ర ఫలాలు అన్ని వర్గాలకు అందినప్పుడే నిజమైన సామాజిక న్యాయం

**77 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**




బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్ జనవరి 26 : సమాజంలోని అన్ని వర్గాల వారు తమ హక్కులను, రాజ్యాంగం ద్వారా ఇచ్చిన అవకాశాలను గుర్తు చేసుకుని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. సోమారం నాడు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ కార్యాలయం, ఇందిరానగర్ చౌరస్తా వద్ద జరిగిన జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పెద్ద, సమగ్ర రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందిందని అన్నారు?. భారత రాజ్యంగం ద్వారా ఈ దేశంలోని అన్ని వర్గాలకు హక్కులు, ఆత్మగౌరవం లభించిందని ప్రశ్నించే తత్వం కూడా రాజ్యాంగం ద్వారా లభించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని అవగాహన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి గారు, సీనియర్ నాయకులు రాపోలు రాములు, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పిరిజాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ ఆధ్వర్యంలో పథకావిష్కరణ**

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్ జనవరి 26 : 77 వ గణ తంత్ర దినోత్సవమును పురస్కరించుకొని బోడుప్పల్ సర్కిల్ కార్యాలయం నందు డిప్యూటీ కమీషనర్ ఎ. శైలజా జాతీయ జెండా పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య రంగంలో ఉత్తమ సేవలు అందించిన నలుగురికి ఉత్తమ పారిశుధ్య కార్మికులను డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ శాలువాలతో సత్కరించారు. అదే విధముగా వారి సేవలను కొనియాడుతూ, పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని డిప్యూటీ కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సర్కిల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## మేడిపల్లి డివిజన్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పలుకాలనీలలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**




మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 26 : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని మేడిపల్లి లోని 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, డివిజన్లోని విహారిక ,శ్రీసాయి నగర్ కమ్యూనిటీ హాల్,సాయి నగర్ కామన్ ,సాయి హిల్స్,క్రాంతి కాలనీ,శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ లలో మరియు ఇంద్రప్రస్తా ఎంక్లేవ్,వినాయక నగర్, ఓం విహార్ కాలనీ,25వ డివిజన్ పార్టీ ఆఫీస్ నందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో మాజీ కార్పొరేటర్ తో పాటు 25వ డివిజన్ లోని కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, పేద్దలు. మహిళలు, యువకులు కాలనీల వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్.వి ఫౌండేషన్ తిరంగా బైక్ ర్యాలీ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రెష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్.**

**సుమారు 250 బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించిన తుంగతుర్తి రవి.**

**ఉత్సాహంగా పాల్గొన్న యువకులు, కాంగ్రెస్ శ్రేణులు**




మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 26 : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ని మేడిపల్లి 9 వ డివిజన్, పీర్జాదిగూడ 10 వ డివిజన్ లలో"తిరంగా బైక్ ర్యాలీ" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ మేయర్ అమర్ సింగ్, కొత్త సుశాంత్ గౌడ్ తదితరులు పాల్గొని జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. సుమారు 400 బైక్ లు, 650 మంది యువకులతో ఉప్పల్ డిపో నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ పీర్జాదిగూడ కమాన్, ఆరోరా కాలేజ్, సిపిఆర్ఐ రోడ్, మేడిపల్లి పోలీస్ స్టేషన్, వరంగల్ ప్రధాన రహదారి మీదుగా ఉప్పల్ డిపో వరకు భారత్ మాతాకీ జై అనే నినాదాలతో దేశభక్తి పాటలతో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ, ప్రపంచంలో ఏ దేశానికి లేనంత గొప్ప ఉన్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి అందించాడని, భిన్నత్వంలో ఏకత్వం ఉండే ప్రజాస్వామిక దేశంగా నేడు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ స్థానంలో ఉందని, ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను, రాజ్యాంగ నిర్మాణంలో కృషిచేసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాలని సూచిస్తూ తిరంగ్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించిన ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ, అతి తక్కువ సమయంలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని యువకులకు ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ సమైక్యతను దేశభక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో పోగుల నర్సింహా రెడ్డి,కర్రె రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,కవడపు రాంరెడ్డి, అంజిరెడ్డి,యసారం మహేష్, పద్మారెడ్డి, సుమన్ నాయక్,కిరణ్ రెడ్డి, జంగచారి, భాస్కర్,పవన్ గౌడ్, రమేష్,మజర్, నాగరాజు,తవిటి ప్రశాంత్, సోమయ్య,ఉదయ్ గౌడ్,సాయిరాం,శరత్ గౌడ్, కపిల్,యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీకి మాజీ ఎమ్మెల్యే అరూరి గుడ్ బై

## గ్రేటర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీకి బిగ్ షాక్

## 28న తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి రీఎంట్రీ! అధికారిక ప్రకటన



కాజీపేట, వాయిస్ టుడే: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికలు మరికొద్ది నెలల్లో సమీపిస్తున్న తరుణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆ పార్టీ వరంగల్ పార్లమెంట్ నాయకులు ఆరూరి రమేష్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాను తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు అధికారికంగా లేఖ విడుదల చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి మొదటిసారిగా భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి రమేష్ 2019 ఎన్నికల్లోనూ అంతే భారీ మెజారిటీతో గెలిచి తన సత్తాచాటారు. అనంతరం 2023లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి కే.ఆర్ నాగరాజు చేతిలో పరాజయం చవిచూశారు. అనంతరం 2024 మార్చిలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసిన అరూరి బీజేపీలో చేరి పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇటీవల పార్టీలో జరిగిన అంతర్గత విభేదాలు తనను కలచివేశాయని.. తన ఎదుగుదలను ఓర్వలేక కొందరు నాయకులు తన ఎదుగుదలకు అడ్డుపడుతున్నారని తన సన్నిహితులతో పంచుకున్నట్టు వినికిడి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి ఎదురైన ఫలితాలు కూడా తన రాజకీయ భవిష్యత్తుకు కలసి రావని గ్రహించిన అరూరి రమేష్ తిరిగి తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లడం మంచిదని గ్రహించారు. సోమవారం తన నివాసంలో ముఖ్యఅనుచరులతో,సన్నిహితులతో సమావేశమైన అరూరి రమేష్ బిజెపికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

### బీఆర్ఎస్ పార్టీలోకి రీ ఎంట్రీ..

బిజెపి పార్టీకి రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరికపై క్లారిటీ ఇచ్చారు. రేపు జనవరి 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసిఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీమంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు అరూరి రమేష్ ప్రకటించారు. అరూరి రమేష్ తో పాటు ఇంకెవరైనా నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు బీజేపీ కి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతారన్న అనుమానం లేకపోలేదు.. అరూరి దెబ్బతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీజేపీ పరిస్థితి ఎలా ఉంటుందో వేచిచూడాలి.



## వరంగల్ బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

### - గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నన్నపునేని నరేందర్

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 26 : నగరంలోని రంగసాయిపేట్ లోని వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని బి ఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కు ముఖ్య అతిథిగా హాజరైన గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహత్తర గ్రంథమని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలందరికీ అయన ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జులు మరియు ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు యువజన నాయకులు కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




## జాఫర్ ఆటో మొబైల్స్ & మెకానిక్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### జెండా ఆవిష్కరించిన అల్ టూ విల్లర్ మెకానిక్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఎండి జాఫర్

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 26 : వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జ్ రోడ్డు జాఫర్ ఆటోమొబైల్ ప్రాంగణంలో 77వ గణతంత్ర వేడుకలను తెలంగాణ రాష్ట్ర అల్ టూ విల్లర్ మెకానిక్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఎండి జాఫర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ను ఆవిష్కరించి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం సభ్యులు ప్రవీణ్, వాజిద్, రమేష్, రబ్బాని, సాదిక్,సంపత్, పరశురాం, రాము, మధు, సోను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల రెపరెపలు అభివృద్ధి పథంలో గ్రామం పయనించాలి

### మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోయిని దేవరాజ్



కోనరావుపేట మల్కపేట జనవరి 26: మల్కపేట గ్రామ పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోయిని దేవరాజ్ మరియు మల్కపేట గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోయిని దేవరాజ్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని, మహనీయుల త్యాగాల ఫలంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో పాలక వర్గం మరియు ప్రజలు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఉత్సవ కమిటీ సభ్యులు నియామకం

కరీంనగర్,జనవరి26(వాయిస్ టుడే): తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థలు మరియు ఎండోమెంట్స్ చట్టంలోని సెక్షన్ 15 మేరకు దేవాదాయ శాఖ ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మార్కెట్ రోడ్,కరీంనగర్ జిల్లా ఉత్సవ కమిటీ ఏర్పాటు కోసం ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.ఈ మేరకు కరీంనగర్ పట్టణానికి చెందిన అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తూ 11 మంది సభ్యులతో కూడిన ఉత్సవ కమిటీని నియమిస్తూ దేవాదాయ శాఖ నుండి నియామక ఉత్తర్వులను విడుదల చేయడం జరిగింది.ఉత్సవ కమిటీ సభ్యులుగా1. సిరిపురం మనోజ్ కుమార్ 2. కోమండ్ల శిరీష- దొంతి గోపి 3. చందా లక్ష్మీనారాయణ 4. తోట రాజేందర్ 5. వంగల విద్యా సాగర్ 6. మిట్ట కుమార స్వామి 7. చెప్యాల రాజి రెడ్డి 8. ఉప్పల బాలాజీ,9. కూన దామోదర్10. ఎనుగుర్తి రమేష్11. గోనె స్వప్న శ్రీ.నియమించబడిన ఉత్సవ కమిటీ సభ్యులు 24.01.2026 నుండి 01.02.2026 వరకు పదవిలో ఉండి ఉత్సవం ప్రశాంతంగా జరిగే విధంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దైవాంశ పరమైన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకుగాను దేవదాయ శాఖకు మరియు ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తారు.శ్రీదేవి భూదేవి సమేత మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఉత్సవ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సహకరించిన దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఆలయ ఈఓ,ఆలయ ధర్మకర్తలకు, జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

### 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే పూర్తైన సైడ్ డ్రైనేజీ నిర్మాణం;

### 10 కోట్లతో మూలవాగులో,గుడి చెరువులో మురికి నీరు నిల్వ ఉండకుండా పైప్ లైన్ తో పత్యేక చర్యలు;

### పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ; జనవరి 26 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎన్నో దశాబ్దాలుగా ఉన్న ప్రధాన సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. గత 50 ఏళ్లుగా భక్తులు ఎదురుచూస్తున్న ఆలయ రోడ్డు విస్తరణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.47 కోట్ల నిధులు కేటాయించగా, పనులు వేగంగా పూర్తి దిశగా సాగు తున్నాయి. ఈ పనుల్లో భాగంగా ఆలయానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే దాదాపు పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తికావడంతో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురికి సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు.ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలిం చారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యత విషయం లో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.గుడి చెరువులోని మూలవాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు రూ.10 కోట్లతో పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పైపు లైన్ పూర్తయితే ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపడటం తో పాటు చెరువు పవిత్రత కూడా కాపాడబడనుంది. అని అన్నారు. కార్యక్రమం లో సంబంధిత అధికారులు, స్థానిక జిల్లా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## 77 సం" పూర్తయినప్పటికీ దళితులకు అట్టడు వర్గాలకు రాజ్యాంగ పలాలు అందడం లేదు

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్

సిరిసిల్ల; జనవరి 26 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన ఘనతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ముఖ్యంగా బారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 77 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ దళితులకు అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ పలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి పార్టీ ఆదాని అంబానిలకు దేశ సంపదను దోచి పెడుతున్నారని మండిపడ్డారు. 2002 వరుకు ఆరెస్సెస్ కార్యాలయం లో జాతీయ జెండాను గుర్తించని, ఎగురవేయని ఆరెస్సెస్ బిజెపి పార్టీ నేడు మేమే నిజమైన దేశభక్తులమని ప్రజల్ని నమ్మించి మోసం చేస్తోందని అన్నారు.నరెంద్ర మోడీ లెక్కల ప్రకారం దేశంలో 80 కోట్ల మంది తెల్ల రేషన్ కార్డుల పై ఆధారపడి జీవిస్తున్నారంటే దేశం ఎటువైపు ప్రయానిస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. బారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం బారత ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటి సభ్యులు కామ్రేడ్ కడారి రాములు, కే వి అనసూయ, సోమ నాగరాజు, వడ్డెపల్లి లక్ష్మన్, గాజుల లింగం, మంత్రి చంద్రన్న, వెంగళ ప్రసాద్, టి.పవిత్ర, స్వరూప పాల్గొన్నారు.



## 25 వ డివిజన్ సుభాష్ నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్

కరీంనగర్,జనవరి26(వాయిస్ టుడే): కుల మత ప్రాంత బేధాలు లేకుండా రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ అన్నారు. ఆయనఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని 25 వ డివిజన్ సుభాష్ నగర్,బుట్టి రాజారం కాలనీలో జాతీయ జెండాను మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి దేశ పౌరులకు సంపూర్ణ హక్కులు, స్వేచ్ఛలుకల్పించబడ్డాయన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు, సమాన హక్కులు వంటి అనేక ప్రజాస్వామ్య విలువలు ప్రజలకు లభించాయని తెలిపారు.ఈ రాజ్యాంగం వల్లే దేశ ప్రజలు గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల నిఖిల్, రమాదేవి,బొగ్గుల మల్లేశం,కొత్తూరు సందీప్,దండు అంజయ్య దావు రమేష్,ప్యాటా నరేందర్,బొగ్గుల రాజు ,అలుగు కార్తిక్,గడ్డం సందీప్ కాలనీవాసులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం

కోనరావుపేట 26 జనవరి, (వాయిస్ టుడే) : కోనరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది, జాతీయ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా గారు ఆవిష్కరించరు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి దక్కని గౌరవం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం రూపంలో మన దేశానికి అందించారని ఆ రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజుగా ఈరోజు మనం ఒక పండగల జరుపుకుంటామని

కుల మతాలకు అతీతంగా భారతీయులందరికీ సమాన హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారని ఆ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను మనం అందరం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు చందనగిరి గోపాల్ గొట్టే రుక్మిణి బండ నర్సయ్య చారి రమేష్ రెడ్డి గ్రామ అధ్యక్షులు మందాల లింబయ్య ప్రభాకర్ యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్ నిత్యనందం బోయిని లింబయ్య ధర్మయ్య మధుకర్ రెడ్డి రవీందర్ రెడ్డి మార్క్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం 27 జనవరి 2026

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

వేములవాడ;జనవరి 26 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధి లోని శత్రాజ్ పల్లి లో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## ఘనంగా గణతంత్ర వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరణ

కోనరావుపేట జనవరి 26, (వాయిస్ టుడే) : గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ పంచాయతీ ఈ వేడుకల్లో సర్పంచ్ తిరుపతి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో రాజ్యాంగం పోషిస్తున్న పాత్రను కొనియాడారు. మహనీయుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ అని, వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పాలక వర్గం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ సర్పంచ్ భూక్య తిరుపతి ఉప సర్పంచ్ లావుద్య శ్రీనివాస్ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నవీన్ , వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దేశభక్తుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**- గంట్లకుంటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులకు సన్మానం**

పెద్దవంగర, జనవరి 27 (వాయిస్ టుడే): ఎందరో దేశభక్తుల ప్రాణత్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం లభించిందని హెచ్ఎం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని గంట్లకుంట గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్?ఎం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచి ముట్టినేని యాకలక్ష్మి సోమన్న, ఉప సర్పంచి, వార్డు సభ్యులను పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం. శ్రీనివాస్?తో పాటు ఉపాధ్యాయులు ఏ. మంజుల, ఎం.డి. యాకూబ్ పాషా, ఎం. ఉమాదేవి, ప్రభు చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల; జనవరి 26: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం యొక్క కాలాతీత ఆదర్శాల పై స్థాపించబడింది. మన రాజ్యాంగ నిర్మాతల దార్శనికత దూరదృష్టి కి నివాళి గా మాత్రమే కాకుండా, పౌరులు గా మన విధులు బాధ్యతల ను, అది పొందుపరిచిన ప్రజాస్వామ్య విలువల ను నిల బెట్టడానికి ఒక గంభీరమైన పునరుద్ఘాటనగా కూడా నిలుస్తుంది.విభిన్న రంగాలలో దేశం సాధించిన అద్భుతమైన విజయాలు మన సంస్థల బలం, మన ప్రజల స్థితిస్థాపకత అంకితభావం మరియు వికసిత్ భారత్ ఏ2047 వైపు సాగుతున్న మన సమిష్టి సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తాయి. ఈ గణతంత్ర దినోత్సవం మనందరినీ ఐక్యత ను బలోపేతం చేయడానికి, అందరినీ కలుపుకొనిపోవడాన్ని పెంపొందించడానికి, మన ప్రియమైన గణతంత్రం యొక్క పురోగతి శ్రేయస్సు కోసం అచంచలమైన నిబద్ధత తో పని చేయడానికి ప్రేరేపించు గాక అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు లు శీలం రాజు,జిల్లా అధ్యక్షురాలు బర్కం లక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కర్నే హరీష,జిల్లా కార్యవర్గ సభ్యులు బుగ్గారెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు, బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, సిరిసిల్ల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వేముల వైశాలి,ఎల్లారెడ్డిపేట మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, జిల్లా,రాష్ట్ర పదాధికారులు, మండలాల అధ్యక్షులు,సిరిసిల్ల పట్టణ శాఖ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**అకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

హనుమకొండ, వాయిస్ టుడే: 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు హనుమకొండలో సోమవారం ఘనంగా జరిగాయి. హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించిన ప్రగతి నివేదికపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులను పూలమాలలు,శాలువాలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. విధుల్లో ఉత్తమ సేవలకు గాను వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు,సామాజిక సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. డిఆర్డిఏ,మెప్మా,మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య, టెస్కో, హౌజింగ్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో స్టాల్స్ ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత తిలకించారు. ఆయా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువులను గురించి సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

**కలెక్టరేట్ లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ నృత్యాలతో పాటు జానపద గీతాలు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. అదేవిధంగా ప్రభుత్వ విద్యారణ్య సంగీత నృత్య కళాశాల విద్యార్థులు పేరిణి నృత్యం ఆకట్టుకుంది. ఇదే కళాశాలకు చెందిన విద్యార్థులు వయోలిన్ సంగీతం మంత్రముగ్ధుల్ని చేసింది. విద్యార్థిని తేజశ్రీ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పలు దేశభక్తి జీతాలను ఆలపించారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి,హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి.శ్రీనివాసరావు,జిల్లా చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్,జిల్లా అధికారులు,ఉద్యోగులు తిలకించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్ వివరించారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం పని చేస్తుంది

## కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్,జనవరి 26(వాయిస్ టుడే):రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో ప్రజల ఆకాంక్షల ప్రకారం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అడిషనల్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్, సీపీ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం తో కలిసి పతాకావిష్కరణ చేసి కలెక్టర్ మాట్లాడుతూ ప్రియమైన సోదర, సోదరీమణులకు77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, జర్నలిస్టులకు, విద్యార్థులకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సారథ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమలులోకి వచ్చింది. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమరవీరులకు,రాజ్యాంగ వేత్తలకు,ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. మన రాజ్యాంగంలో పొందుపర్చిన సూత్రాలకు,రాజ్యాంగ ఆదర్శాల సాకారానికి తోడ్పడడం పౌరులుగా మన కర్తవ్యం.మన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాల్లో భారతదేశం వివిధ రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్, నీటిపారుదల,వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ,ఉపాధి కల్పన, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఐ.టీ నుంచి అగ్రికల్చర్ వరకు అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ అనతికాలంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పడానికి సంతోషంగా ఉంది.ఈ సందర్భంగా మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మీ ముందు ఉంచుతున్నాను.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నాం.239 బస్సుల ద్వారా ఈ పథకాన్ని వినియోగించుకున్న 6 కోట్ల 33 లక్షల మంది మహిళ ప్రయాణికులు 278 కోట్ల రూపాయల లబ్ధి పొందారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేశాం. తద్వారా జిల్లాలోని ఒక లక్ష 71 వేల 622 సర్వీసులకు గాను 5 కోట్ల 26 లక్షల 12 వేల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.మహాలక్ష్మి పథకంలో భాగంగా ఒక లక్ష 56 వేల 83 మంది లబ్ధిదారులకు 5 లక్షల 32 వేల 66 సిలిండర్ లను 500 రూపాయలకే అందించడం జరిగింది. ఇందుకుగాను16 కోట్ల 44 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. వ్యవసాయ శాఖ ద్వారా జిల్లాలో 79 వేల 541 మంది రైతులకు 622 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. రైతు భరోసా పథకం ద్వారా వానాకాలం సీజన్ ప్రారంభంలోనే ఒక లక్షా 90 వేలా 186 మంది రైతులకు 206 కోట్ల 62 లక్షల 96 వేల రూపాయలను ఖాతాల్లో జమ చేశాం.ఈ యాసంగి కోసం 41 వేలా 897 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే సరఫరా సరఫరా చేయడం జరిగింది. రైతు బీమా ద్వారా మరణించిన రైతు కుటుంబాలకు 8 కోట్ల 80 లక్షల బీమా సొమ్మును అందజేసిఆర్థిక చేయూత కల్పించాం అన్నారు.

# జిల్లా ప్రజలకు పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**బాబు రాజేంద్రప్రసాద్,బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మించబడ్డ భారత రాజ్యాంగం**

**ఆ మహానేతల ఆలోచన విధానంతో గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ఫరుడ విల్లుతున్న భారత్**

**చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం**



కరీంనగర్,జనవరి26(వాయిస్ టుడే): భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, నేతలు,పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.1950 జనవరి 26న భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవంగా అవతరించి నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆరోజు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగా ఈరోజు స్వాతంత్రం సిద్ధించింది, 1950 జనవరి 26న బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నియమించిన రచన కమిటీ ద్వారా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు,భారతదేశ నేడు అన్ని రంగాల్లో ప్రపంచంలోనే ఒక గొప్ప ప్రజాస్వామ్యం గల దేశముగా గణతంత్ర దేశంగా ఫరుడవిల్లుతున్నదంటే నాడు ఆ నాయకులు చేసిన ఆలోచన విధానం, చేపట్టిన కార్యక్రమాల వల్లనే సాధ్యమైందని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆ మహా నేతలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి మధుకర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్,కొర్వి అరుణ్ కుమార్,కర్ర సత్త ప్రసన్నారెడ్డి,వెన్నం రజిత రెడ్డి,గడ్డం విలాస్ రెడ్డి, మహమ్మద్ అజీమ్,మునిగంటి అనిల్,కుర్రపోచయ్య,ఎండి చాంద్, బత్తిని చంద్రయ్య గౌడ్,మాదాసు శ్రీనివాస్,జొన్నల రమేష్,హాజీ, అహమ్మద్ అలీ,ఆసిఫ్,ముక్క భాస్కర్,ఊరడి లతా,ములకల ప్రవీణ్,జక్కని ఉమాపతి,విక్టర్, సిరికొండ శివప్రసాద్,నాగుల సతీష్, ఓకంటి రవీందర్ రెడ్డి,సత్తినేని శ్రీకాంత్,మాజీద్ అలీ ఖాన్,సుదర్శన్, శిల్ప,చింతల కిషన్,పొలాస వాసు, సలీమ్ ఉద్దీన్,అహ్మద్ హుస్సేన్, నూనె గోపాల్ రెడ్డి,రాచర్ల పద్మ,కట్ట సింహ రాజ్ చారి,ఎర్ర శ్రీనివాస్, సుధాకర్ నాయక్,రంగనాయక పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 26: 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోధుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు.మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని,పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,జిల్లా కార్యాలయ అధికారులు, సిబ్బంది,ఆర్ఐలు,సీఐలు,ఎస్సైలు,జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్ కు ఘన సన్మానం

బోయినపల్లి జనవరి 26 వాయిస్ టుడే ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన అతికం రాజశేఖర్ గౌడ్ ను బోయిన్ పల్లి మండల కేంద్రంలో వారి ఆత్మీయ మిత్రులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాలలో సేవలు మరింత విధంగా చేయాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని కోరుకుంటున్నాట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగు పల్లి గ్రామ ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య,వార్డు సభ్యులు అక్కరాజు తిరుపతి, బత్తిని అనిల్ గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ గడ్డం తిరుపతి, నాయకులు అతికం చంద్రయ్య,వారి స్నేహితులు బోయిని వేణు యాదవ్, పొత్తూరి సురేష్ బాబు, ఎడపల్లి వంశీ, తాళ్లపల్లి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విలాసాగర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరణ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 26 : గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. విలాసాగర్ లో గ్రామ పంచాయతీ లో సర్పంచ్ ఏనుగుల కనుకయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో రాజ్యాంగం పోషిస్తున్న పాత్రను కొనియాడారు. మహనీయుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ అని, వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పాలక వర్గం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆసిఫ్ నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్,జనవరి26 (వాయిస్ టుడే):కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రయ్య జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-26 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం లో డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం సిబ్బంది హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశ స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం క్లర్క్ ఆరేపల్లి రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని, ప్రతి భారత పౌరుడికి సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. జాతీయ పతాకాన్ని భారతీయ పౌరులు గౌరవించి రాజ్యాంగ పరిధిలో తమ హక్కులు విధులను పొందాలని, ఎందరో త్యాగధనుల ఫలితం భారత స్వాతంత్రం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతర్ల శ్యామ్, నాగరాజు, ప్రవీణ్ కుమార్, సంధ్య,రమ, సంధ్య, విజయలక్ష్మి, సునీత, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగూరుపంచాయతీ గ్రేడ్ 1కార్యదర్శి వి.ఎస్ ప్రకాష్ నాథ్ కు ఉత్తమ పురస్కారం



కృష్ణా జిల్లా-గన్నవరం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా లో ప్రతిభ సాధించిన పలు శాఖల అధికారులకు కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ చేతుల మీద ఉత్తమ పురస్కారం అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా కార్యదర్శి ప్రకాష్ నాథ్ విధుల్లో ప్రతిభ ను గుర్తించి సోమవారం డిపిఓ.జె.అరుణ.కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ఆయన పురస్కారం అవార్డును అందుకున్నారు. ప్రకాష్ నాద్ ఇప్పటికే ఎన్నో గ్రామాల్లో విధులు నిర్వర్తించారు.ఆయన తనదైన శైలిలో శైలిలో ప్రజలకు సేవలు అందించటం అదేవిధంగా ఎటువంటి ఆరోపణలు ఆయన పై రాకపోవడంతో ఉన్నతాధికారులు ప్రకాష్ నాథ్ ను గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారు. తన సేవలను,ప్రతిభ ను గుర్తించిన ఉన్నతాధికారులకు ప్రకాష్ నాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

వాయిస్ టుడే నర్సాపూర్: హత్నూర మండల వ్యాప్తంగా సోమవారం నాడు అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలువిద్యాసంస్థలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ప్రధాన ఉపాధ్యాయులు నాగారం ఉప సర్పంచ్ మీసాల నర్సింలును గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శాలువాతో సన్మానించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేయడం జరిగిందని వారు తెలిపారు. జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం జనగణమన గీతాన్ని అలపించి పలువురికి బహుమతులు అందజేశారు గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు నాయకులు ప్రధానోపాధ్యాయులు ప్రజలు పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు

## వీరవల్లి పోలీస్ స్టేషన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కృష్ణా జిల్లా-గన్నవరం: బాపులపాడు మండలం వీరవల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసై ఎస్. సురేష్ మాట్లాడుతూ దేశ భక్తి తో అమరవీరులు చేసిన సాహసాలను కొనియాడారు. ఎంతోమంది మహనీయులు మన దేశం కొరకు చేసిన పోరాటాల వలనే ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛ స్వతంతంగా జీవిస్తున్నామన్నారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి అందరికీ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది సి.హెచ్ గోవింద్, వై.వెంకట శ్రీను,సైయద్ అలీ.వీరవల్లి హైస్కూల్ విద్యార్థులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు



## బోయినపల్లి లో రెపరెపలాడిన జాతీయ జెండా

### ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 26: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలల్లో, గ్రామపంచాయతీలలో జాతీయ జెండాను ఎగరవేసి, జనగణమన ఆలపించారు.గ్రామ పంచాయితీలో సర్పంచ్ నల్ల మోహన్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బోయనీ ఎల్లేష్ యాదవ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశీల, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నారాయణరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రమాకాంత్, శాతవాహన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నల్ల గోండ అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వన్నెల రమణరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య,ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు అంజయ్య జాతీయ జెండాను ఎగరవేశారు,ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు

## ఘనంగా గణతంత్ర వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరణ



బోయినపల్లి జనవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్ల మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో రాజ్యాంగం పోషిస్తున్న పాత్రను కొనియాడారు. మహనీయుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ అని, వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పాలక వర్గం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అనిల్ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి 26: బోయినపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి దక్కని గౌరవం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం రూపంలో మన దేశానికి అందించారని ఆ రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజుగా ఈరోజు మనం ఒక పండగల జరుపుకుంటామని కుల మతాలకు అతీతంగా భారతీయులందరికీ సమాన హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారని ఆ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను మనం అందరం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,డైరెక్టర్లు ,నాయకులు ఉన్నారు

# కుక్కడంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మాడ్గులపల్లి జనవరి 26 (వాయిస్ టుడే ) మండలంలోని కుక్కడం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక సర్పంచ్ వూర ప్రసన్న రాబర్ట్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, విశాఖ ఇండస్ట్రీస్, కస్తూర్బా పాఠశాల, అంబేద్కర్ యువజన సంఘం, ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ద్వారనే ఈరోజు మనము గణతంత్ర దినోత్సవ పండుగను జరుపుకుంటున్నామని అన్నారు.స్వేచ్ఛ సమానత్వం, న్యాయం వంటి మౌళిక సూత్రలే భారత దేశానికి మూలం అని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ఉప సర్పంచ్ మస్తాన్, మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి. మాజీ ఎంపిటిసి పుట్ట పద్మ నాయకులు నకిరేకంటి శీను, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న నూకపంగు జానయ్య గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 27 జనవరి 2026

## హనుమాన్ జంక్షన్ ఎస్సై వి.సురేష్‌కు అత్యుత్తమ పురస్కారం అవార్డు



కృష్ణా జిల్లా-గన్నవరం: హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ గారికి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినశీదుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు మచిలీపట్నం లో జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు.ఎస్సై సురేష్ తనదైన శైలిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించటం తో ఉన్నతాధికారులు గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారని పలువురు ప్రశంసించారు.తన ప్రతిభను గుర్తించి అవార్డును అందజేసిన ఉన్నతాధికారులకు ఎస్సై సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రభుత్వ ఆరోగ్య సేవల నిర్వహణలో విశిష్ట ప్రతిభ

### జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఎంపిక



ఖమ్మం జిల్లా జనవరి 26 వాయిస్ టుడే : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారుల ఉత్తమ సేవల ఎంపికలో భాగంగా, ప్రజారోగ్య సేవల్లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ (ఐజనూా -- జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి) జిల్లా ఉత్తమ జిల్లా వైద్యాధికారిగా ఎంపికై ఘనత సాధించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా నిరంతరం సేవలందిస్తూ, ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించినందుకు ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్, ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఉత్తమ జిల్లా వైద్యాధికారి అవార్డును స్వీకరించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో జిల్లా వైద్య శాఖ సమర్థంగా పనిచేస్తోందని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు.అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తూ అందించిన సేవలకు ఈ గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ అవార్డు భవిష్యత్తులో మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా ప్రజారోగ్య సేవలను విస్తరించేందుకు తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.



## పదవ తరగతి ప్రతిభావంతులకు 'హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్' చేయూత

ముదిగొండ జనవరి 26 వాయిస్ టుడే: స్థానిక న్యూ లక్ష్మీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు.పదవ తరగతిలో పాఠశాల స్థాయిలోనే మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను గుర్తించి ఈ క్రింది విధంగా నగదు పురస్కారాలను అందజేశారు ప్రథమ బహుమతి: సయ్యద్ హంషురాబీ రూ 3,016ద్వితీయ బహుమతి: లక్ష్మీ ప్రసన్న రూ2,016,తృతీయ బహుమతి: మార్కపూడి క్రాంతి చరణ్ రూ 1,016,ప్రతి ఏటా పురస్కారాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచడానికి మరియు వారిని ఉన్నత చదువుల వైపు మళ్లించడానికి ఈ చిన్న ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది నుండే కాకుండా, రాబోయే ప్రతి సంవత్సరం కూడా పదవ తరగతిలో మంచి ర్యాంకులు సాధించే విద్యార్థులకు ఫౌండేషన్ తరపున ఇలాగే నగదు బహుమతులు అందజేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## గణతంత్ర దినోత్సవం వేళ విద్యార్థినికి ఆర్థిక చేయూత అందజేసిన సర్పంచ్ సలీమా ఖాసిం బాబు

ముదిగొండ జనవరి 26 వాయిస్ టుడే: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా న్యూ లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ సేవా దృక్పథం చాటుకున్నారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బొడ్డు వీరబాబు మరియు ఉమల కుమార్తె బొడ్డు అక్షయకు ఉన్నత చదువుల కోసం గ్రామ పెద్దలు అండగా నిలిచారు.నర్సింగ్ (బీఎస్సీ నర్సింగ్) చదువుతున్న అక్షయ ఫీజు నిమిత్తం సర్పంచ్ సలీమా ఖాసిం బాబు రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని ఆదివారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతిభ గల విద్యార్థులు ఆర్థిక కారణాల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ చిన్న సహాయం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పెద్దపొంగు రమాదేవి, మాజీ ఎంపీటీసీ కిరణ్ మాధవి, మాజీ సర్పంచ్ పాల్వంచ స్వరూప తదితరులు పాల్గొని విద్యార్థిని అక్షయను అభినందించారు. తమ కుమార్తె చదువుకు అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులకు అక్షయ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాయిస్ టుడే దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడములో ముందున్నదని కితాబు....



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 27 : సిద్దిపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ పట్టణంలో ఆదివారం రోజున వాయిస్ టుడే దిన పత్రిక క్యాలెండర్ ని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో వాయిస్ టుడే దిన పత్రిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తేవడములో ముందున్నదాన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టే ప్రధాన స్తంభాల్లో మీడియా ఒకటని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో ప్రజల యొక్క ప్రతి సమస్యను వెతికితీస్తూ అధికారుల దృష్టికి తీసుకురావడంలో వాయిస్ టుడే దినపత్రిక ముందున్నదని సామాన్య ప్రజల గొంతుక అయిందని కొనియాడారు. ఈ సందర్భంగా వాయిస్ టుడే దినపత్రిక యజమాన్యానికి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో మీడియా ముందుండాలని ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకువెళ్లేలా పత్రికలు పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చేయడం లింగమూర్తి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ వల్లపు రాజు భూక్య సరోజన, కాంగ్రెస్ నాయకులు ఎండీ హసన్ చిత్తారి రవీందర్ మంద ధర్మయ్య, బత్తుల రవీందర్ అక్కు శ్రీనివాస్ తండ్రి లక్ష్మి దండి ఎల్లయ్య గట్టు రాములు వాయిస్ టుడే దినపత్రిక నియోజకవర్గ జర్నలిస్ట్ గుర్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## గన్నవరం ట్రాఫిక్ ఎస్సై ఐ. ఎం శ్రీనివాస్‌కు అత్యుత్తమ పురస్కారం అవార్డు

కృష్ణా జిల్లా-గన్నవరం: గన్నవరం ట్రాఫిక్ ఎస్సై ఐ. ఎం .శ్రీనివాస్ కు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినశీదుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు మచిలీపట్నం లో జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు.శ్రీనివాస్ కొంతకాలంగా బాపులపాడు మండలం వీరవల్లి స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వర్తించి ఇటీవల గన్నవరం ట్రాఫిక్ ఎస్సైగా బదిలీ అయ్యారు. గతంలో గన్నవరం స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. శ్రీనివాస్ తనదైన శైలిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించటం తో ఉన్నతాధికారులు గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారని పలువురు ప్రశంసించారు.తన ప్రతిభను గుర్తించి అవార్డును అందజేసిన ఉన్నతాధికారులకు ఎస్సై శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.




## ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు టి షర్ట్ లు వితరణ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం కిష్టంపేట ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం అడగగానే నేనున్నాను అని ముందుకు వచ్చిన గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి వంగరి సురేష్ విద్యార్థిని, విద్యార్థులకు...55 టీషర్ట్ లను దాదాపు 13000 వేల రూపాయల విలువ గల టీషర్ట్ లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలకు ఇలా ఏదోరకంగా సేవా చేసే అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం టి షర్ట్ దాత వంగరి సురేష్ ను స్థానిక నాయకులు సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ ఎండీ చాంద్ పాషా, ప్రధానోపాధ్యాయులు జూపెల్లి తిరుమలరావు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు జోగినిపెల్లి సౌజన్య తిరుపతి గౌడ్, మ్యాకల పురుషోత్తం, మ్యకల శారద, కొమురెల్లి శరత్, కచ్చాకాయల వనిత, ముల్క విజయేంద్ర ప్రసాద్, మ్యాకల రాజు, మంగళరాపు గంగాధర్, మారంపెల్లి లత-గంగారాం, పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

### పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థినిలు..



వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 27 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ మైనారిటీ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ సత్యలక్ష్మి జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు అంతేకాకుండా పాఠశాల కళాశాల విద్యార్థులు భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని వారి యొక్క వివిధ రకాల కలలను ప్రదర్శించారు విద్యార్థినిలు పిరమిడ్స్ ఆటపాటలు నృత్యాలు ఉపన్యాసాలతో వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్ సత్యలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో ఈరోజు ఇలా ఉందంటే ఎంతో మంది త్యాగధనుల త్యాగఫలంగానే స్వాతంత్రంసిద్ధించిందని భారతదేశానికి కొన్ని విధి విధానాలు ఉన్నాయని భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత మనకంటూ ఒక రాజ్యాంగం ఉండాలని చాలా మంది మేధావులు భావించి భారతదేశానికి ఒక నూతన రాజ్యాంగాన్ని తీసుకొని వచ్చారని ఆ రాజ్యాంగాన్ని జనవరి 26వ తారీకు రోజున ఆమోదించారని అందుకే ఈరోజు గణతంత్ర దినోత్సవంగా పేర్కొంటున్నామని తెలియజేశారు అంతేకాకుండా ఈరోజుకు మరొక ప్రత్యేక దినం ఉందని గణతంత్ర దినోత్సవంలో భాగంగా వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులు మొదటగా వందేమాతర గీతాన్ని పతాక ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారని తెలియజేశారు.

## 20వ వార్డులో వాటర్ బోర్ ప్రారంభించిన టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి వాయిస్ టుడే 20వ వార్డులుజనరల్ ఫండ్ ద్వారా లక్ష ఇరవై వేల రూపాయలతో సోమవారం బోరు పనులను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ప్రారంభించారు. ఈ సందర్భంగా టి జి ఐ ఐ ఎస్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సదాశివపేటలో ఏ వార్డులో కూడా నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలాంటి సమస్యలను ఎదుర్కోకుండా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నాగరాజు గౌడ్. నరసింహులు గౌడ్, ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఫజుల్ భాయ్ ఎప్పటికి మరువదు హుస్నాబాద్ గడ్డ

### సీనియర్ జర్నలిస్ట్ ఫజుల్ రహమాన్ సంతాప సభలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్...

### ఫజుల్ పేరుతొ ప్రతి సంవత్సరం ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇస్తామని ప్రకటన...




వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 26హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సంతాప సభ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఫజుల్ రహమాన్ యాది! మిత్రమా!నీ సంగత్వం నీ మాటలు నీ రాతలు నిరంతరం గుర్తుకొస్తున్నాయి విధివశాత్తు భౌతికంగా మా నుండి దూరమైనావ్ గాని జ్ఞాపకాలు ఎప్పుడూ మా వేంటే అంటూ హుస్నాబాద్ ప్రజానీకం ఎప్పటికీ ఎన్నటికీ మరువదు హుస్నాబాద్ నీరు, హుస్నాబాద్ గాలి, హుస్నాబాద్ భూమి, హుస్నాబాద్ గడ్డ ఎన్నటికీ మరువదు ఫజుల్ భాయ్ అంటూ హుస్నాబాద్ మిత్రులు సీనియర్ జర్నలిస్టు ప్రముఖ రాజకీయ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ ఫజుల్ రహమాన్ సంతాప సభ సోమవారం రోజున జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి అసోసియేషన్ హుస్నాబాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ ఫజుల్ రెహమాన్ కి నివాళులు అర్పించారు.వారికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.నేను విద్యార్థి నాయకుడిగా ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడిగా హుస్నాబాద్ వచ్చినప్పుడు పలు అంశాలపై వారితో చర్చించేవాళ్ళమని, ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు నిమ్స్ ఆసుపత్రి డాక్టర్స్ తో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని కోరానన్నారు. కానీ ఆయన క్యాన్సర్ సంబంధిత వ్యాధి తో మన నుండి దూరమయ్యారని, ఫజుల్ రెహమాన్ లాంటి వారు ఇంకెవరు క్యాన్సర్ బారిన పడకుండా ప్లాస్టిక్ వాడకుండా స్ఫూర్తి సంఘం అవగాహన కల్పించాలన్నారు.ప్లాస్టిక్ వాడకుండా ఉండడానికి హుస్నాబాద్ నియోజకవర్గంలో 280 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని, జర్నలిస్ట్ గా కష్టతరమైన జీవితం అనుభవించారన్నారు. ఆయన హుస్నాబాద్ ప్రాంతంలో కష్టపడి హుస్నాబాద్ పబ్లిక్ స్కూల్ స్థాపించారని,ఆయనతో నాకు అవినవ భావ సంబంధం ఉందని వారితో చాలా అంశాలపై చర్చించేవాళ్ళమన్నారు.వారు చూపించే మార్గములో సమాజంలో మంచి పేరు తెచ్చుకునే మార్గంలో సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు.హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ వారు ఫజుల్ రెహమాన్ పేరు మీద ఒక అవార్డు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్ననన్నారు.బెస్ట్ జర్నలిస్ట్ గా ఆయన స్మారక అవార్డు ఇవ్వాలని,దానికి సంబంధించిన అమౌంట్ ఫిక్స్ డిపాజిట్ చేస్తా అన్నారు. అన్నవరం దేవేందర్ ,రవిచంద్ర సీనియర్ జర్నలిస్ట్ లు అవార్డు ను ముందుకు తీసుకోవాలన్నారు. ఆయన విద్యకు ప్రాధాన్యత ఇచ్చేవారు ఆ మార్గంలోనే నడువాలన్నారు.ప్రతిష్ఠాత్మకమైన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ శంకుస్థాపన చేసుకున్నామని,భవనాల నిర్మాణం కూడా జరుగుతుందన్నారు.250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది.. పీజీ కాలేజీ వస్తుందన్నారు. అనంతరం హుస్నాబాద్ ప్రముఖులు మాట్లాడుతూ జర్నలిస్టుగా రచయితగా కళాకారుడుగా విద్యావేత్తగా హుస్నాబాద్ ప్రాంతానికి గుర్తుంటు తెచ్చారని హుస్నాబాద్ ప్రాంతానికి ఐకాన్ లాంటివాడు అన్నారు.